# తెలంగాణ కిరణం

సోమవారం, సెప్టెంబర్ 30, 2024 | ప్రజల కోసం - మాఅక్షరం | సంపుటి : 16 సంచిక : 131 పేజీలు : 8

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, rangareddy, nizamabad, nalgonda


## అసలు ఆ నిర్ణయమే తీసుకోలే

**- హైడ్రా కూల్చివేతలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కామెంట్లు**

**- బఫర్ జోన్లలోని నిర్మాణాల కూల్చివేతలపై నిర్ణయం తీసుకొలేదన్న భట్టి**

**- పేదలను ముందుపెట్టి బిల్డర్లే ఇష్యూ చేస్తున్నారని వ్యాఖ్య**

**హైదరాబాద్** హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఉన్న చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలను రక్షించటమే లక్ష్యంగా ఆక్రమణలపై హైడ్రా బుల్డోజర్లు దండెత్తుతున్నాయి. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లతో పాటు ప్రభుత్వ స్థలాల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను నిర్ధాక్షిణ్యంగా కూల్చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని ప్రాంతాల్లో సామాన్యులు నిర్మించుకున్న కట్టడాలు కూడా ఈ బుల్డోజర్ ఆపరేషన్‌లో నేలమట్టం అవుతున్నాయి. అయితే ఇప్పటికే చాలా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేపట్టిన హైడ్రాపై మొదట్లో అభినందించినవారే ఇప్పుడు తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తుండటం గమనార్హం. అందుకు కారణం సామాన్యులపైకి బుల్డోజర్లను ఎక్కుపెట్టటమే. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేయటం సంచలనంగా మారింది. ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సదరన్ కాలిఫోర్నియా తెలుగు కమ్యూనిటీ, స్థానిక కాన్సుల్ జనరల్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఇందులో భాగంగా ఈ హైడ్రా కూల్చివేతలు, మూసీ సుందరీకరణపై కూడా పలు వ్యాఖ్యలు చేశారు భట్టి విక్రమార్క. నగరంలో చెరువులు లేకపోతే.. వరదలు వచ్చినప్పుడు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. ఇటీవల ఏపీలోని విజయవాడం నగరం వరదల్లో చిక్కుకుపోయిన పరిస్థితులు హైదరాబాద్‌లోనూ ఏర్పడే ప్రమాదం ఉందని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. నదీ గర్భంలో ఇండ్ల నిర్మాణాలు చేస్తున్నారని వీటికి అడ్డుకట్ట వేయకపోతే భవిష్యత్ తరాలకు పెద్ద ప్రమాదం వాటిల్లుతుందని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. అయితే హైదరాబాద్‌లో కూల్చివేతల విషయంలో పేదవాళ్లను అడ్డంపెట్టి బిల్డర్స్ నిర్మాణాలు చేపట్టి వ్యాపారం చేస్తున్నారన్నారు. ప్రజల ధన, మాన, ప్రాణాలు కాపాడడం ప్రభుత్వం బాధ్యత అని చెప్పుకొచ్చార. ప్రభుత్వం ఆస్తులు కాపాడడం సర్కారు బాధ్యత అని అందులో భాగంగానే చెరువులను రక్షించి భవిష్యత్తు తరాలకు అందించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. వందల చెరువులు కనపడకుండా పోయాయని కనీసం ఉన్న చెరువుల్లో అయినా నిర్మాణాలు జరగకుండా అయినా ఆపాలనేది తమ ప్రభుత్వ ప్రయత్నమని చెప్పుకొచ్చారు. మూసీ నదిలో మంచినీరు పారించటమే కాకుండా



మంచి మంచి పార్కులు నిర్మించాలనేది తమ ప్రభుత్వ ఆలోచన అని భట్టి విక్రమార్క పంచుకున్నారు. మూసీ పునరుజ్జీవం కార్యక్రమంలో భాగంగా నిర్వాసితులకు పూర్తి అవగాహన కల్పించి పునరావాస చర్యలు చేపడుతున్నామని తెలిపారు. బాధితులకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వటమే కాకుండా.. వారంతా మంచి వాతావరణంలో బతికేలా చూడటమే ప్రభుత్వ ఉద్దేశమని వివవరించారు. హైదరాబాద్ అంటేనే లేక్స్, రాక్స్, పార్క్స్ అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. లేక్స్‌లో ఇప్పుడు ఇండ్లు కట్టుకుంటున్నారన్నారు. పేదలను ముందు పెట్టి బిల్డర్స్ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. అయితే.. ఇప్పటి వరకు ఎఫ్టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలనే కూల్చేస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇంకా బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాల కూల్చివేతలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని భట్టి విక్రమార్క తెలిపారు. అయితే.. మూసీలో కూడా ఇండ్లు కట్టుకున్నారని తెలిపిన భట్టి విక్రమార్క అది వారి ఆరోగ్యానికి కూడా మంచిది కాదని తెలిపారు. మూసీలో ఇండ్లు ఉన్నవారికి బయట డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తున్నామని భట్టి విక్రమార్క మరోసారి క్లారిటీ ఇచ్చారు.

## ఇంచు భూమి కూడా వదలొద్దు

**- త్వరలోనే కొత్త చట్టం**



**హైదరాబాద్** ప్రస్తుతం హైదరాబాద్‌లో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను నేలమట్టం చేసే పనిని హైడ్రా పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టగా దాని స్ఫూర్తితోనే రాష్ట్రవ్యాప్తంగా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు. అయితే ఈ హైడ్రా కూల్చివేతలపై మొదట్లో మంచి రెస్పాన్సే రాగా ఇప్పుడు తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇలాంటి సమయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఆదివారం (సెప్టెంబర్ 29న) రోజున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తహసీల్దార్లతో మంత్రి పొంగులేటి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు మంత్రి. సామాన్యులకు మేలు జరిగేలా రాష్ట్ర రెవెన్యూ శాఖను సమూలంగా ప్రక్షాళన చేస్తామని మంత్రి పొంగులేటి చెప్పుకొచ్చారు. ఎమ్మార్వోల బదిలీ మీద కూడా అతి త్వరలోనే సమీక్ష చేసి నిర్ణయం తీసుకుంటామన్నారు. మరోవైపు తహసీల్దార్లపై కేసుల విషయంలో కలెక్టర్ల అనుమతి తప్పనిసరి అని స్పష్టం చేసారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందన్న మంత్రి గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో రైతులు అనేక ఇబ్బందులు పడినట్టుగా గుర్తుచేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు.

తహసీల్దార్లకు గ్రామీణ ప్రజలకు ఎలా సేవ చేయాలో తెలుసన్న మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మార్వోలలో 90 శాతం మంది రైతు కుటుంబాల నుంచే వచ్చారని గుర్తుచేసిన మంత్రి వారికి అన్నదాతల బాధ తెలుసని, ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవ చేయాలని సూచించారు. తహసీల్దార్లకు ఉన్న అన్ని సమస్యలను సానుకూలంగా పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ఇదిలా ఉంటే తెలంగాణలో ప్రభుత్వ భూమి ఒక్క ఇంచు కూడా ఆక్రమణకు గురికాకుండా చూసుకోవాలని ఎమ్మార్వోలను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశించారు. రెవెన్యూ ఉద్యోగులందరికి ట్రైనింగ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. రెవెన్యూ కార్యాలయానికి వచ్చే రైతులు, పేదలు, సామాన్యులకు వీలైనంత మేరకు చేయగలిగినంత సహాయం చేయాలని ఎమ్మార్వోలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తూ సర్కారుకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వాలు ఏ నిర్ణయాలు తీసుకున్నా.. పేద, సామాన్య ప్రజలకు మేలు చేకూర్చే దిశగానే ఉంటాయని.. అందుకు అనుగుణంగానే క్షేత్రస్థాయిలో తహశీల్దార్లు పని చేయాలని మంత్రి సూచించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణలకు గురి కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సామాన్యులకు, రైతులకు మేలు జరిగేలా త్వరలోనే కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నట్టు పొంగులేటి తెలిపారు. ఇప్పటికే కసరత్తు చివరి దశకు చేరుకుందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## మోదీని దించేంత వరకూ కన్నుముయ్యను

**- ప్రసంగిస్తూ స్పృహ కోల్పోయిన ఖర్గే**



**శ్రీనగర్** కేంద్ర పాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్‌లో చివరి విడత పోలింగ్‌కు గడువు సమీపిస్తోంది. చివరి విడత పోలింగ్ అక్టోబర్ 1వ తేదీన జరగాల్సి ఉంది. ఈ నెల 18, 25 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ పూర్తయింది. మొత్తం 11 నియోజకవర్గాల్లో 1వ తేదీన ఉదయం 7 గంటలకు తుది పోలింగ్ ఆరంభం కానుంది. ఈ దశలో 12,00,977 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 6,19,000 మంది పురుషులు, 5,81,887 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారి కోసం ఆయా నియోజకవర్గాల పరిధిలో 1,494 పోలింగ్ కేంద్రాలను కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఈ పరిణామాల మధ్య కథువాలో పర్యటించారు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే. అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. జమ్మూ కాశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్, ఇతర నాయకులు మాట్లాడిన తరువాత సభను ఉద్దేశించి ప్రసంగించడానికి ఖర్గే రెడీ అయ్యారు. ప్రసంగాన్ని ఆరంభించిన కొద్ది సేపటికే తడబడ్డారు. నిల్చోలేకపోయారు. ఒక్కసారిగా తూలికింద పడబోయారు. ఆయన పక్కనే ఉన్న భద్రత సిబ్బంది, వేదికపై ఉన్న నాయకులు ఆయనను పట్టుకున్నారు. ఆ తరువాత ఎంతో సేపు మాట్లాడలేకపోయారాయన. క్లుప్తంగా ప్రసంగించారు. కేంద్ర పాలిత ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వడానికి తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారు ఖర్గే. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తామని, ఇందులో రాజీ పడే ప్రసక్తే

2లో..

## ఎయిర్ పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ మార్పు

**- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం**



**హైదరాబాద్** ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ మారుస్తూ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరాంఘర్ - బెంగుళూరు హైవే, కొత్త హైకోర్టు మీదుగా విమానాశ్రయానికి మెట్రో లైన్ ఖరారు చేసింది. కారిడార్ - 4లో నాగోల్ - శంషాబాద్ విమానాశ్రయం వరకూ 36.6 కి.మీ మార్గానికి ఆమోదం తెలిపింది. ఎయిర్ పోర్ట్ కారిడార్‌లో 1.6 కిలోమీటర్ల మేర మెట్రో రైలు భూగర్భంలో వెళ్లనుంది. కాగా, మెట్రో రైల్ రెండో దశ డీపీఆర్‌ల (డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్) తయారీ పురోగతిని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ సీనియర్ అధికారులతో సమీక్షించారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి, మెట్రో రెండో దశ కారిడార్ల అలైన్‌మెంట్, ముఖ్యమైన ఫీచర్లు, స్టేషన్లు మొదలైన వాటిపై సవివరంగా ప్రజెంటేషన్ ఇచ్చారు.

### రెండో దశ కారిడార్లు ఇవే..

వివిధ ప్రత్యామ్నాయాల గురించి లోతైన చర్చల తర్వాత, సీఎం రేవంత్ మెట్రో రెండో దశ కారిడార్ల విస్తృత కాంటూర్లను ఆమోదించారు. కారిడార్ %ల×% (ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్) నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు దాదాపు 36.6 కి.మీ పొడవును కవర్ చేస్తుంది. ఎల్బీ నగర్, కర్మన్‌ఘాట్, ఒవైసీ హాస్పిటల్, డీఆర్డీఓ, చంద్రాయణ్ గుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, ఆరంఘర్, న్యూ హైకోర్టు, శంషాబాద్ జంక్షన్ ద్వారా ఎన్ హెచ్ మీదుగా ఈ మార్గం ఉంటుంది. ఈ మార్గంలో భూగర్భ స్టేషన్ ఎయిర్ పోర్ట్ స్టేషన్‌తో సహా మొత్తం 24 మెట్రో స్టేషన్లు ఉంటాయి. కారిడార్ V రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుంచి కోకాపేట్ నియోపోలిస్ వరకు బయో డైవర్సిటీ జంక్షన్, ఖాజాగూడ రోడ్, నానక్ రామ్ గూడ జంక్షన్, విప్రో సర్కిల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట్ నియోపోలిస్ మీదుగా బ్లూ లైన్ పొడిగింపుగా నిర్మిస్తారు. ఇది మొత్తం ఎలివేటెడ్ కారిడార్. ఇందులో దాదాపు 8 స్టేషన్లు ఉంటాయి. కారిడార్ VI (ఓల్డ్ సిటీ మెట్రో) ఎంజీబీఎస్ నుంచి చంద్రాయణ్ గుట్ట వరకు గ్రీన్ లైన్ పొడిగింపుగా నిర్మిస్తారు. ఎంజీబీఎస్ నుంచి ఈ 7.5 కి.మీ లైన్, ఓల్డ్ సిటీలోని మండి రోడ్ మీదుగా దారుల్ షిఫా జంక్షన్, శాలిబండ జంక్షన్, ఫలక్‌నుమా మీదుగా ప్రయాణిస్తుంది. కారిడార్ సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్ నుంచి 500 మీటర్ల దూరంలో ఉన్నప్పటికీ, ఈ పేర్లనే వాటి చారిత్రక ప్రాముఖ్యత కారణంగా స్టేషన్ పేర్లుగా ఉంచుతారు. ప్రస్తుతం దారుల్‌షిఫా జంక్షన్ నుంచి శాలిబండ జంక్షన్ మధ్య 60 అడుగుల రోడ్డుబీ శాలిబండ జంక్షన్ నుంచి చంద్రాయణ్ గుట్ట వరకు 80 అడుగుల రోడ్డు ఏకరీతిగా 100 అడుగులకు విస్తరిస్తారు. స్టేషన్ ఉండే ప్రాంతాల్లో మాత్రం రోడ్డును 120 అడుగులకు విస్తరిస్తారు. కారిడార్ VII ముంబై హైవేపై రెడ్ లైన్ పొడిగింపుగా నిర్మించబడుతోంది. ప్రస్తుతం ఉన్న మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి ప్రారంభించి, పటాన్‌చెరు వరకు ఉన్న ఈ 13.4 కి.మీ లైన్ ఆల్విన్ X రోడ్, మదీనాగూడ, చందానగర్, బిహెచ్ఈఎల్, ఇక్రిసాట్ మీదుగా వెళ్తుంది. ఇది దాదాపు 10 స్టేషన్లతో ఉండే పూర్తి ఎలివేటెడ్ కారిడార్. కారిడార్ VIII విజయవాడ హైవేపై ఎల్బీ నగర్ వైపు నుంచి రెడ్ లైన్ పొడిగింపుగా నిర్మిస్తారు.

ఎల్బీ నగర్ నుంచి హయత్ నగర్ వరకు ఈ 7.1 కిమీ కారిడార్ చింతలకుంట, వనస్థలిపురం, ఆటోనగర్, ఆర్టీసీ కాలనీ మీదుగా వెళ్తుంది. ఈ పూర్తి ఎలివేటెడ్ కారిడార్‌లో దాదాపు 6 స్టేషన్లు ఉంటాయి. మరోవైపు, రూ.8 వేల కోట్ల అంచనాతో ఫ్యూచర్ సిటీకి మెట్రో సేవలు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలోనే మెట్రో రైలు రెండో దశ డీపీఆర్‌కు తుది మెరుగులు దిద్దుతుండగా.. త్వరలోనే కేంద్ర అనుమతుల కోసం పంపనున్నారు. మొత్తం 116.2 కిలోమీటర్లలో రూ.32,237 కోట్ల అంచనా వ్యయంతో రెండో దశ పనులు చేపట్టనున్నారు.

## ఆ కూల్చివేతలతో మాకు ఏ సంబంధం లేదు

**- హైడ్రా కమిషనర్ రంగనాథ్**



**హైదరాబాద్** ఎక్కడ ఏది జరిగినా హైడ్రాతో ముడిపెట్టడం సరికాదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. సంగారెడ్డి మల్కాపూర్ చెరువులో కూల్చివేతలకు హైడ్రాకు ఏ సంబంధం లేదన్నారు. మల్కాపూర్ చెరువులో హైడ్రా ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదని స్పష్టం చేశారు. కొందరు ప్రతి విషయాన్ని హైడ్రా కు ముడిపెడుతూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం విచారకరం అన్నారు. ఈ మేరకు ఆదివారం రంగనాథ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఇలాంటి తప్పుడు వార్తల్ని హైడ్రా ఖండిస్తోంది అన్నారు. సంగారెడ్డిలో హోం గార్డుకి గాయమై చనిపోతే, ఆయనను హైడ్రా బలి తీసుకుందని సోషల్ మీడియాలో ప్రచారం కావడం దురదృష్టకరం. ఇటీవల కూకట్ పల్లి చెరువు పరిసరాల ప్రాంతాల్లో యింటిని కూల్చివేస్తారేమోనని బుచ్చమ్మ అనే మహిళా ఆత్మహత్య చేసుకుంటే హైడ్రాకు ఆపాదించారు. కానీ వారికి హైడ్రా ఎలాంటి నోటీసులు కూడా ఇవ్వలేదు. ఆదిలాబాద్ జిల్లాలో కూల్చివేతలు జరిగినా కూడా హైడ్రాకు ఆపాదిస్తున్నారు. అయితే హైడ్రా పరిధి ఔటర్ రింగు రోడ్డు వరకే అని అందరూ గ్రహించాలి. కూల్చివేతలు అన్నీ హైడ్రాకు ముడి పెట్టవద్దు. కొందరు హైడ్రాను అప్రతిష్టపాలు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలకు మీరు సపోర్ట్ చేయవద్దు. సామాజిక మాధ్యమాలలో వచ్చే విషయాలు నిజాలని నమ్మకూడదు. అయితే జీహెచ్ఎంసీ పరిధిలో, ఓఆర్ఆర్ పరిధిలో చెరువులు, నాలాలు, ఇతర జలాశయాల పరిరక్షణ కోసం శ్రమిస్తున్న హైడ్రాకు సంబంధం లేని ఘటనలపై దుష్ప్రచారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## మీ బావమరిది లీగల్ నోటీసులకు భయపడతానా?

**- రేవంత్ రాజీనామా ఖాయమన్న కేటీఆర్**



**హైదరాబాద్** అమృత్ పథకం టెండర్ల అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డిన ఢిల్లీలో ఉన్న బీజేపీ కూడా కాపాడటం కష్టమేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేయక తప్పదని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అమృత్ పథకం విషయంతో తాను చేసిన వ్యాఖ్యలకు సృజన్ రెడ్డి లీగల్ నోటీసులు పంపడంపై కేటీఆర్ ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు. 'బావమరిదితో లీగల్ నోటీసు పంపితే నీ ఇల్లీగల్ దందాల గురించి మాట్లాడుడు బంద్ చేస్తా అనుకుంటున్నావా ? బావమరిదికి అమృతం పంచి, పేదలకు విషం ఇస్తుంటే చూస్తూ ఊరుకోము. ముఖ్యమంత్రి ఆయన డిపార్ట్మెంట్‌లోనే ఆయన బావమరిది శోధ కంపెనీకి ?1,137 కోట్ల టెండర్ కట్టబెట్టింది నిజం' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. 'అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్స్ 7, 11, 13ని ముఖ్యమంత్రి ఉల్లంఘించిన మాట నిజం. శోధ అనే కంపెనీ గత రెండు సంవత్సారాలుగా రెండు కోట్లు మాత్రమే లాభం ఆర్జించిన ఒక చిన్న కంపెనీ. ఢిల్లీలో ఉన్న

2లో..

# అట్టహాసంగా ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం

**- జెండా ఊపి బస్సులను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**- తెలంగాణలో తొలిసారిగా అందుబాటులోకి ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు**





**కరీంనగర్, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం విలేకరి):** కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం రోజున ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. కరీంనగర్–హైదరాబాద్ (జేబీఎస్) మార్గంలో తిరిగే 35 బస్సులను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సంజయ్ కుమార్, కరీంనగర్ మేయర్ సునిల్ రావు, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, మునిసిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ఆయన కొత్త బస్సులో ప్రయాణించారు. బస్సులోనే కరీంనగర్–2 డిపోకు చేరుకొని అక్కడ ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఏర్పాటు చేసిన చార్జింగ్ స్టేషన్ ను పరిశీలించారు. అంతకుముందు ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులను కరీంనగర్ కు కేటాయించినందుకు ఆర్టీసీ









యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేశారు.ప్రస్తుతం 35బస్సులు అందుబాటు లోకి వచ్చాయని, త్వరలోనే మరో 39 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ వాడకంలోకి తెస్తుందని తెలిపారు. కరీంనగర్ తో పాటు నిజామాబాద్ కు 67, వరంగల్ 86, సూర్యాపేటకు 52, నల్లగొండకు 65, హైదరాబాద్ కు 74 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వస్తాయని వివరించారు. కాలుష్యరహిత సమాజం కోసం హైదరాబాద్ ఓఆర్ఆర్ లోపల ఎలక్ట్రిక్ బస్సులను నడపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో దశలవారీగా 2400 బస్సులను కొనుగోలు చేసేందుకు సంస్థ కసరత్తు చేస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం వల్ల బస్సులకు విపరీతంగా డిమాండ్ పెరిగిందని అన్నారు. రద్దీకి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ గ్రాంట్స్ ద్వారా కొత్త బస్సుల కొనుగోలుకు టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేస్తోందని చెప్పారు. కొత్త బస్సులకు సరిపడా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని, ఇప్పటికే 3035 పోస్టుల నియామక ప్రకియ కొనసాగుతోందని తెలిపారు. మహిళా సంఘాలకు ఆర్టీసీ అద్దె బస్సులను కేటాయించా లని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆ మేరకు మెప్మాతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. 2013 బాండ్లకు సంబంధించిన డబ్బును కండక్టర్లు, డ్రైవర్లకు సంస్థ చెల్లించిందని, మిగిలిన బకాయిలను దసరాలోగా మిగతా ఉద్యోగుల ఖాతాలో జమచేస్తామని చెప్పారు. ఆర్టీసీ ఉద్యోగుల విషయంలో సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయసహకారాలు అందిస్తోందని స్పష్టం చేశారు. టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తీసుకువస్తోన్న ఈ బస్సులు.. ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలిగిస్తాయని అన్నారు. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి జిల్లాల్లో 500 ఎలక్ట్రిక్ బస్సులను సంస్థ అందుబాటులోకి తీసుకువస్తోందని తెలిపారు. రాబోయే కాలంలో హైదరాబాద్ తో సహా అన్ని జిల్లాల్లోనూ ఎలక్ట్రిక్ బస్సులను నడిపేలా యాజమాన్యం కసరత్తు చేస్తోందని చెప్పారు. ఈ ఎలక్ట్రిక్ బస్సులు నాన్ స్టాప్ గా నడుస్తాయని, తక్కువ సమయంలోనే కరీంనగర్ నుంచి హైదరాబాద్ కు చేరుకోవచ్చని అన్నారు. ఈ బస్సులను త్వరగా అందుబాటు లోకి తీసుకువచ్చేందుకు కృషి చేసిన జేబీఎం సంస్థను ఈ సందర్భంగా అభినందించారు. మహాలక్ష్మి పథకానికి మహిళల నుంచి అనూహ్య స్పందన వస్తోందన్నారు. 300 రోజుల్లో మహిళలకు 92 కోట్ల జీరో టికెట్లను సంస్థ జారీ చేసిందని, ఫలితంగా రూ.3123 కోట్లను మహిళలు ఆదా చేసుకున్నారని వెల్లడించారు. కరీంనగర్ రీజియన్ పరిధిలో 2.55 కోట్ల మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకుని.. రూ.100 కోట్ల వరకు ఆదా చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ పథకాన్ని ఆర్టీసీ ఉద్యోగులు సమర్ధవంతంగా అమలు చేస్తున్నారని, నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడీ ముని శేఖర్, సీఎంఈ వెంకన్న, కరీంనగర్ ఆర్ఎం సుచరిత, జేబీఎం ప్రతినిధి చందన్ మిశ్రా, తదితరులు పాల్గొన్నారు. ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సుల ప్రత్యేకతలివే : 12మీటర్ల పొడవు గల ఈ ఎలక్ట్రిక్ సూపర్ లగ్జరీ బస్సులు హైటెక్ హంగులతో అందుబాటులోకి వస్తున్నాయి. ఈ బస్సుల్లో ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలను అందించే విధంగా అన్ని సౌకర్యాలను కల్పించారు. 41 సీట్ల సామర్థ్యం గల ఈ బస్సుల్లో మొబైల్ చార్జింగ్ సౌకర్యం ఉంది. బస్సులో లోపల 4 సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వాటికి ఒక నెల రికార్డింగ్ బ్యాకప్ ఉంది. బస్సు రివర్స్ చేసేందుకు వీలుగా రివర్స్ పార్కింగ్ అసిస్టెన్స్ కెమెరా కూడా ఉంటుంది. గమ్యస్థానాల వివరాలు కోసం బస్సులో ఎల్ఈడీ బోర్డులను ఏర్పాటు చేశారు. అగ్నిప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించేందుకు ఫైర్ డిటెక్షన్ సప్రెషన్ సిస్టం (ఎఫ్‌డీఎస్ఎస్) ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బస్సులకు ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే 300 కిలోమీటర్ల దూరం వరకు ప్రయాణించవచ్చు. ఫుల్ చార్జింగ్ కు రెండున్నర గంటల సమయం పడుతుంది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వెహికిల్ ట్రాకింగ్ సిస్టంతో పాటు పానిక్ బటన్ సదుపాయం ఈ బస్సుల్లో ఉందని తెలియజేశారు.

## ఆర్జీ కర్ హాస్పిటల్‌లోనే..

# హత్యాచార ట్రైనీ డాక్టర్ శవపరీక్ష




కోల్‌కతా: దేశ వ్యాప్తంగా కలకలం రేపిన కోల్‌కతా హత్యాచార బాధితురాలైన ట్రైనీ డాక్టర్ శవపరీక్షను ఆర్జీ కర్ హాస్పిటల్‌లోనే నిర్వహించారు. (%=+ ఖుతీ ఎశీంజూఙ్ఖుశ్రీ%) అక్కడి డాక్టర్లు, మృతురాలి తండ్రి డిమాండ్ మేరకు ఆమె విధులు నిర్వహించిన మెడికల్ కాలేజీలోనే పోస్ట్‌మార్టం జరిగిందని పోలీస్ వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 9న రాత్రి విధుల్లో ఉన్న జూనియర్ డాక్టర్‌పై అత్యాచారంతోపాటు హత్య జరిగింది. సంచలనం రేపిన ఈ కేసుపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నది.కాగా, బాధిత జూనియర్ డాక్టర్ మృతదేహానికి ఆర్జీ కర్ హాస్పిటల్‌లో ఎందుకు పోస్ట్‌మార్టం నిర్వహించారన్న దానిపై అనుమానాలు వ్యక్తమయ్యాయి. నిష్పక్షపాతంగా ఉండేందుకు మరో హాస్పిటల్‌లో పోస్ట్‌మార్టం ఎందుకు నిర్వహించలేదని కొందరు జూనియర్ డాక్టర్లు ప్రశ్నించారు. సాక్ష్యాలను తారుమారు చేసేందుకే అరెస్టైన మాజీ ప్రిన్సిపాల్ సందీప్ ఘోష్ ప్రభావంతో బాధితురాలి సొంత మెడికల్ కాలేజీలోనే పోస్టుమార్టం నిర్వహించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి.మరోవైపు ఈ ఆరోపణలను ఖండించే పత్రాలను సీబీఐ సంపాదించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. పోస్ట్‌మార్టానికి ముందు జూనియర్ డాక్టర్లు, బాధితురాలి తండ్రి ఐదు డిమాండ్లు చేశారు. జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పర్యవేక్షణలో, మహిళా డాక్టర్ల సమక్షంలో ఆర్జీ కర్ మెడికల్ కాలేజీలోనే పోస్టుమార్టం నిర్వహించాలని, వీడియో రికార్డ్ చేయాలని కోరారు. లిఖితపూర్వక డిమాండ్లను ఆగస్టు 9న అప్పటి ప్రిన్సిపాల్‌కు సమర్పించారు. బాధితురాలి తండ్రి, మెడికల్ కాలేజీకి చెందిన ఇద్దరు వైద్యులు దీనిపై సంతకం చేశారు. అవుట్‌పోస్ట్ పోలీసుల ద్వారా డీసీపీకి ఈ లేఖను పంపారు. కాగా, నిరసన చేసిన వైద్యుల డిమాండ్ల మేరకు ఆర్జీ కర్ హాస్పిటల్‌లోనే ట్రైనీ డాక్టర్ మృతదేహానికి శవపరీక్ష జరిగిందని కోల్‌కతా పోలీస్ ఉన్నతాధికారి ధృవీకరించారు. ఈ ప్రక్రియను వీడియో రికార్డ్ చేయడంతోపాటు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ పర్యవేక్షించినట్లు తెలిపారు.

అయినప్పటికీ పోస్టుమార్టం ప్రక్రియలో చిత్తశుద్ధిని కొందరు జూనియర్ డాక్టర్లు ప్రశ్నించడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అలాగే ఈ లెటర్ బయటకు రావడంతో జూనియర్ వైద్యుల తీరుపై టీఎంసీ నేతలు కూడా అనుమానం వ్యక్తం చేశారు.

## మోదీని దించేంత వరకూ కన్నుమయ్యను

లేదని చెప్పారు.తన వయస్సు 83 సంవత్సరాలని, ఇప్పుడిప్పుడు చనిపోననీ మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని పదవి నుంచి దించేంత వరకు కన్నుమూయనని చెప్పారు. అప్పటివరకు బతికే ఉంటానని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, అంత తొందరగా ప్రాణాలను వదలబోనని వ్యాఖ్యానించారు.

## మీ బావమరిది లీగల్ నోటీసులకు

# భయపడతానా?

నీ బీజేపీ దోస్తులు కూడా నిన్ను కాపాడడం కష్టమే. ఈ దేశంలో న్యాయవ్యవస్థ బలంగా, నిజాయితీగా ఉన్నది. ఆదర్శ్ కుంభకోణంలో అశోక్ చవాన్ లాగా, నువ్వు దొరికావు. రాజీనామా తప్పదు' అని కేటీఆర్ పేర్కొన్నారు. కాగా, అమృత్ పథకం టెండర్ల విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ సృజన్ రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు మూడు రోజుల క్రితం లీగల్ నోటీసులు పంపారు. తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసినందుకు కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీకి లీగల్ నోటీసులు ఇచ్చారు. తనపై చేసిన తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అయితే, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో మున్సిపాలిటీల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబసభ్యులు అవినీతి చేశారని కేటీఆర్ ఆరోపించిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో రేవంత్రెడ్డి సకుటుంబ సపరివార అవినీతి కథా చిత్రం నడుస్తోందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తన అధికారాన్ని ఉపయోగించి బావమరిది సృజన్ రెడ్డికి పనులు అప్పగించారని కేటీఆర్ ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది కంపెనీకి రూ. 1,137 కోట్ల పనులు అప్పగించారన్నారు. రూ. 2 కోట్ల లాభం ఉన్న కంపెనీకి రూ. 1000 కోట్ల విలువైన పనులు చేస్తుందా? అని కేటీఆర్ ప్రశ్నించారు. అమృత్ పథకంలో జరిగిన టెండర్ల వివరాలను ప్రభుత్వం బయటపెట్టడం లేదన్నారు. టెండర్లపై కేంద్రం విచారణ జరిపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు జరిగిన అమృత్ పథకం టెండర్లను రద్దు చేయాలన్నారు.

## గోదావరిలో ముగ్గురు యువకులు గల్లంతు, ఒకరు మృతి



జగిత్యాల : జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. స్నానానికి వెళ్లి గోదావరి నదిలో ముగ్గురు యువకులు గల్లంతవగా ఒకరు మృతి చెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళ్తే..జగిత్యాల జిల్లా ధర్మపురి పోలీస్ స్టేషన్ పరిధి రాయపట్నం గోదావరి నది వంతెన వద్ద ముగ్గురు యువకులు స్నానం చేసేందుకు నదిలోకి దిగారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. గమనించిన జాలర్లు, స్థానికులు ఇద్దరిని కాపాడారు. అందులో ఓ యువకుడు అపస్మారక స్థితికి వెళ్లగా వెంటనే జగిత్యాలలోని ఓ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, దుర్గా దీక్షలో ఉన్నవారు స్నానానికి వచ్చినట్టు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జగన్ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగింది.. మంత్రి నిమ్మల సంచలన వ్యాఖ్యలు



రాష్ట్ర విభజన కంటే కూడా జగన్ పాలనలోనే ఏపీకి ఎక్కువ నష్టం జరిగిందని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో పర్యటించిన ఆయన ఎన్టీఆర్ టిడ్కో గృహాలను పరిశీలించారు.అనంతరం నిమ్మల రామానాయుడు మీడియాతో మాట్లాడుతూ.. పేదల కల నెరవేరాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు గతంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపట్టారని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో 80 శాతం పూర్తయిన టిడ్కో గృహాలను జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన ఇళ్లను పూర్తి చేయకుండా.. వైసీపీ ప్రభుత్వంలో ఆ ఇళ్లకు రంగులు వేశారని అన్నారు. రంగులు వేయడంలో చూపిన శ్రద్ధ.. పెండింగ్‌లో ఉన్న 20 శాతం పనులు పూర్తి చేయడంలో పెట్టలేదని మండిపడ్డారు.చంద్రబాబు హయాంలో పూర్తయిన టిడ్కో ఇళ్లను తాకట్టు పెట్టి 5 వేల కోట్ల రూపాయలను అప్పటి సీఎం జగన్ ప్రభుత్వం దారి మళ్లించిందని మంత్రి నిమ్మల విమర్శించారు. ఇళ్లను తాకట్టు పెట్టిన ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుడి నెత్తిమీద ఐదారు లక్షల అప్పు పెట్టి దగా చేసిందని మండిపడ్డారు. టిడ్కో ఇళ్లను అప్పగించకుండానే పేదలు, మహిళలపై గత వైసీపీ ప్రభుత్వం కక్ష సాధించిందని అన్నారు. టిడ్కో ఇళ్లకు పునర్వైభవం తీసుకురావడం కోసం కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. పెండింగ్ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అతి త్వరలో ఇళ్లను అందజేస్తామని పేర్కొన్నారు. ప్రపంచస్థాయిలో మళ్లీ అమరావతిని నిలబెట్టేందుకు మంత్రి నారాయణ కృషి చేస్తున్నారని వెల్లడించారు.

## రాత్రి వేళ ఒంటరిగా లేడీ పోలీస్ షికారు.. తర్వాత ఏం జరిగిందంటే?



లక్నో: మహిళా పోలీస్ అధికారిణి టూరిస్ట్ అవతారమెత్తింది. అర్ధరాత్రి వేళ ఒంటరిగా నగరంలో షికారు చేసింది. (%ఔశీఞ్ఖుఅ జశీజూ ౫ఞ్వ చీఱఅస్త్రష్ట్ర ళ్ఱశీశ్రీశ్రీ%) సహాయం కోసం పోలీస్ హెల్ప్ నంబర్‌కు ఫోన్ చేసింది. అలాగే ఒంటరిగా ఆటోలో ప్రయాణించి మహిళల భద్రతను చెక్ చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ఈ సంఘటన జరిగింది. 33 ఏళ్ల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) సుకన్య శర్మ సాధారణ దుస్తులు ధరించారు. ఆగ్రాలో రాత్రి వేళ మహిళల భద్రతను తనిఖీ చేసేందుకు టూరిస్ట్ అవతారమెత్తారు. శనివారం అర్ధ రాత్రి వేళ ఆగ్రా కంటోన్‌మెంట్ రైల్వే స్టేషన్ నుంచి ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ నంబర్‌కు కాల్ చేశారు. తాను నగరానికి కొత్తగా వచ్చానని, రాత్రి వేళ రోడ్లు నిర్మానుష్యంగా ఉండటంతో భయపడుతున్నానని, పోలీస్ సహాయం కావాలని చెప్పారు. కాగా, హెల్ప్‌లైన్ ఆపరేటర్ స్పందించారు. సురక్షిత ప్రాంతంలో ఉండాలని సుకన్య శర్మకు చెప్పారు. ఆమె ఎక్కడ ఉన్నారన్న సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా పెట్రోలింగ్ టీమ్ నుంచి ఆ పోలీస్ అధికారిణికి ఫోన్ వచ్చింది. ఆమె కోసం తాము బయలుదేరి వస్తున్నట్లు చెప్పారు. దీంతో తాను ఎవరో అన్నది ఏసీపీ సుకన్య తెలిపారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ సిస్టమ్ తనిఖీలో వారు పాస్ అయ్యారని చెప్పారు. మరోవైపు ఏసీపీ సుకన్య అనంతరం ఒంటరిగా ఆటోలో ప్రయాణించారు. తానెవరో చెప్పకుండా నగరంలో మహిళల భద్రత గురించి ఆటో డ్రైవర్‌ను అడిగారు. తన ఆటోను పోలీసులు వెరిఫై చేసినట్లు ఆ డ్రైవర్ చెప్పాడు. అలాగే ఆమె చెప్పిన చోటుకు సురక్షితంగా తీసుకెళ్లాడు. సామాజిక కార్యకర్త దీపికా నారాయణ్ భరద్వాజ్ దీని గురించి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏసీపీ సుకన్య శర్మ చర్యను ప్రశంసించారు. వాస్తవానికి మహిళల భద్రతకు సరైన మొదటి అడుగు ఇదేనని అందులో పేర్కొన్నారు.

# శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాలకు
# ముస్తాబవుతున్న శ్రీ మహాశక్తి దేవాలయం

- అక్టోబర్ 3 నుండి 12 వరకు అత్యంత పవిత్రంగా ఘనంగా జరగనున్న నవరాత్రోత్సవాలు
- ఇప్పటికే ప్రారంభమైన భవానీ దీక్షలు, భవాని దీక్ష స్వీకరణ కోసం వేలాదిగా తరలివస్తున్న భక్తులు
- భవానీల కొలహంతో కళ కళ లాడుడుతున్న శ్రీ మహాశక్తి దివ్య క్షేత్రం
- 9 తేదీన పల్లకి సేవ, 10న సద్దుల బతుకమ్మ, 11న మహర్నవమి, 12న విజయదశమి
- ప్రతిరోజు రాత్రి 9 గంటలకు దాండియా
- శ్రీ దేవి నవరాత్రి ఉత్సవాల కోసం శరవేగంగా ముస్తాబవుతున్న శ్రీ మహాశక్తి దేవాలయంపై ప్రత్యేక కథనం..






**కరీంనగర్, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం విలేకరి):** దసరా నవరాత్రులకు సమయం దగ్గర పడుతుంది. మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువు దీరిన దివ్యక్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. ఆలయంతో పాటు పరిసరాల వీధులన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబవు తున్నయి. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతీ స్వాముల ఆశీస్సులతో అక్టోబర్ 3 నుండి ప్రారంభమవుతున్న శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు 12 తేదీ వరకు కన్నుల పండుగగా, ఘనంగా, అత్యంత పవిత్రతతో నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు శ్రీ మహాశక్తి దేవాలయం కనువిందు చేసేలా దేవాలయ ప్రాంగణాన్ని వివిధ రకాల పూల అలంకరణలతో, విద్యుత్ దీపాలతో ముస్తాబు చేయిస్తున్నారు. అలాగే ఆలయానికి వచ్చే రహదారులను ఆకర్షణీయమైన విద్యుద్దీపాల వెలుగులతో విరజిమ్మేళ ఏర్పాట్లు చేస్తున్నారు.

### కోరిన కోరికలు తీర్చే శ్రీ మహాశక్తి అమ్మవార్లు :

శ్రీ మహాశక్తి అమ్మవార్లు నిజంగా చల్లని తల్లులు. ముల్లోకాలకు మూలమైన శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లు కొలువుదీరిన దివ్య క్షేత్రం. ఆ తల్లులను ప్రార్థిస్తే జ్ఞానం, ఐశ్వర్యం, సంతానం, కీర్తి ప్రతిష్టలు, ఇలా ఒకటేమిటి కోరిన కోరికలు తీర్చే కల్పవల్లులు. నవరాత్రి సమయంలో అమ్మవారిని దర్శిస్తే సర్వ శుభాలను, ఐహిక సుఖాలతో పాటు మోక్షాన్ని పొందవచ్చని శాస్త్ర వచనం. ఈ నవరాత్రి రోజులలో శ్రీ మహాశక్తి దేవాలయం ప్రాంగణం అమ్మవారి నామస్మరణతో మార్మోగుతుంది. ముఖ్యంగా ప్రతి ఏటా అమ్మవారి భక్తులు స్వీకరించే "భవాని దీక్ష" లు ఇప్పటికే ప్రారంభం కాగా వేలాది మంది భక్తులు తమ శక్తి కొలది 108 రోజులు, 41 రోజులు, 21 రోజులు, 11 లేదా నవరాత్రి దీక్షను ప్రతి ఏటా స్వీకరిస్తు నియమనిష్ఠలతో అమ్మవారిని సేవిస్తూ, తరిస్తున్నారు. నవరాత్రోత్స వాలలో భవాని దీక్ష చేపట్టి అమ్మవారిని భక్తితో కొలిస్తే ఎలాంటి బాధనుంచైనా ఉపశమనం లభిస్తుందని సకల శుభాలు కలుగుతాయని విశ్వాసం భక్తులలో ఉంది. అందుకే దేవాలయ ప్రారంభం నుండి మొదలుకొని నేటి వరకు ఇక్కడ భవాని దీక్ష చేపట్టే భక్తులు గణనీయంగా పెరిగిపోయారు. స్త్రీ, పురుష బేధములు లేకుండా అందరూ ఆచరించే విశిష్ట భవానీ దీక్ష కోసం కరీంనగర్ జిల్లాతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా, ఇతర రాష్ట్రాల నుండి శ్రీ మహాశక్తి దేవాలయానికి ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. అమ్మవారి మాలాధారణ కోసం, ఉత్సవాల కోసం తరలివచ్చె అశేష భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.





### శరన్నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు ఏ రోజు ఏ అవతారంలో, ఏ అలంకరణలో దర్శనమివ్వ నున్నారంటే..

**3వ తేదీ, గురువారం రోజున శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి (శైలపుత్రి) అవతారం:** ఉదయం 8 గం.లకు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి పూజ, స్వస్తి పుణ్యహావాచనం, గణపతి పూజ, మాతృకపూజ, నాంది, అంకురారోపణము, అఖండ దీపారాధనము, సర్వతోబద్రమండలం, చతుషష్టి ఉపచారపూజ, మంత్రపుష్పము, తీర్థప్రసాద వినియోగం. సాయంత్రం 6 గం.లకు శ్రీ మహాదుర్గా అమ్మవారికి ఫలపంచామృత అభిషేకం మరియు వివిధ రకాల పుష్పములతో అమ్మవారికి పుష్పాభిషేకం.

**4 తేదీ, శుక్రవారం రోజున: శ్రీ గాయత్రీ దేవి (బ్రహ్మాచారిని) అవతారం :** ఉదయం 8 గం.లకు శ్రీ గాయత్రీ దేవి పూజ మరియు అమ్మవారికి డ్రై ఫ్రూట్స్ తో అలంకరణ.సాయంత్రం 6 గం.లకు సామూహిక కుంకుమ పూజలు.

**5 తేదీ, శనివారం రోజున శ్రీ అన్నపూర్ణ దేవి (చంద్ర ఘంట) అవతారం :** రోజున ఉదయం 8 గం.లకు శ్రీ అన్నపూర్ణాదేవి పూజ మరియు అమ్మవారికి శాకాంబరీ అలంకరణ. సాయంత్రం 6 గం.లకు 108 రకాల నైవేద్యాల సమర్పణ మరియు కొడకండ్ల రాధాకృష్ణ శర్మచే భగవన్నామ సంకీర్తనం.

**6 తేదీ, ఆదివారం రోజున శ్రీ లలితా దేవి దేవి (కూష్మాండ ) అవతారం :** - ఉదయం 8 గం.లకు శ్రీ లలితా దేవి పూజ మరియు గాజులతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు లలిత సహస్రనామం, సౌందర్య లహరి, కనకధార స్తోత్ర పారాయణం.

**7 తేదీ, సోమవారం మహాచండీ దేవి (స్కంద మాత) అవతారం:** - ఉదయం 8 గంటలకు శ్రీ మహా చండీ దేవి పూజ మరియు పండ్లతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు లింగార్చన.

**8 తేదీ మంగళవారం శ్రీ మహాలక్ష్మి దేవి (కాత్యాయని) అవతారం:** - ఉదయం 10 గం..కు శ్రీ మహాలక్ష్మి దేవి పూజ, అమ్మవారికి నాణాలతో, తామర పూలతో అలంకరణ సాయంత్రం 6 గం.లకు విష్ణు సహస్రనామ పారాయణం.

**9 తేదీ బుధవారం మూల నక్షత్రం - శ్రీ సరస్వతి దేవి (కాళరాత్రి) అవతారం:** - ఉ.8 గం.లకు శ్రీ సరస్వతి దేవి పూజ మరియు అమ్మవారికి పూలతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు విద్యార్థులచే సరస్వతీ పూజ, పల్లకి సేవ, రతన్ కుమార్ శిష్య బృందంచే శాస్త్రీయ ఆలయ నృత్యాలు.

**10వ తేదీ గురువారం దుర్గాష్టమి శ్రీ దుర్గాదేవి (మహాగౌరీ) అవతారం:** - ఉదయం 8 గంటలకు శ్రీ మహా దుర్గ పూజ మరియు అమ్మవారికి పసుపు కొమ్ములతో అలంకరణ. సాయంత్రం 6 గం.లకు అమ్మవారి సన్నిధిలో బతుకమ్మ పూజలు.

**11తేదీ శుక్రవారం మహార్నవమి :** - శ్రీ మహిషాసురమర్థిని దేవి (సిద్ధి రాత్రి) అవతారంఉదయం 8 గం.లకు శ్రీ మహిషాసురమర్దిని దేవి పూజ, అమ్మవారికి పసుపు కుంకుమతో అలంకరణ, రుద్ర సహిత చండీ హెూమం.సాయంత్రం 7 గంటలకు మహిషాసుర సంహారం.

**12 వ తేదీ శనివారం శ్రీ రాజరాజేశ్వరి దేవి పూజ (విజయదశమి) :** ఉదయం 8 శ్రీ రాజరాజేశ్వరి పూజ, శమీ పూజ. ఉదయం 9 గంటల నుండి వాహన పూజలు జరగనున్నాయి. అలాగే ప్రతిరోజు రాత్రి 9 గం.ల నుండి అమ్మవారి సన్నిధిలో దాండియా కార్యక్రమం నిర్వహించ ˇనున్నారు. నవరాత్రుల్లో ప్రతిరోజు అమ్మవారి దర్శనం సర్వ కష్ట నివారణం, మహాపుణ్యదాయకం అయినందున సమస్త హిందూ బంధు వులందరూ నవరాత్రి ఉత్సవాల్లో, పూజా కార్యక్రమాల్లో పాల్గొని జగ దాంబ మూర్తుల కరుణాకటాక్షాలకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.

---

## ఎస్. ఎస్. డి. వై డాన్స్ అండ్ ఫిట్నెస్ స్టూడియో ప్రారంభోత్సవం




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 129 డివిజన్ షాపూర్ నగర్ లో ఎస్ .ఎస్ .డి .వై డాన్స్ అండ్ ఫిట్నెస్ స్టూడియో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టి.పి.సి.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి. ఈ కార్యక్రమంలో పున్నారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ప్రజలు మానసికంగా శారీరకంగా ఎన్నో రోగాలకు గురవుతున్నారని వాటి నుంచి కాస్తయినా బయట పడాలంటే డాన్స్, ఫిట్నెస్ ఎంతగానో దోహదపడతాయని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 125 డివిజన్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు దండే రాజు, కుత్బుల్లా పూర్ నియోజకవర్గం బీసీ సెల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు అన్వర్, పున్నన్న అభిమాన సంఘం అధ్యక్షులు రాజ్ కుమార్. తదితరులు పాల్గొనడం జరిగినది.

## బొచ్చానాయుడుకి "జన్మదిన శుభాకాంక్షలు"





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం శాసన సభ్యులు కె.పి వివేకానంద్ గౌడ్ వ్యక్తిగత సహాయకుడు బొచ్చానాయుడు కి జన్మదిన శుభాకాంక్షలు పలువురు తెలియజేశారు. ఎమ్మెల్యే వివేకానంద్ వెంబడి బుల్లెట్ బండి లాగా దూసుకుపోతున్నడు, అధికారం ఉన్నా లేకుండా ఆనాడు నుండి నేటి వరకు పదవులు లేకుండా ఇప్పటి వరకు నమ్మకం గా ఉన్నా వ్యక్తి ఎల్లవేళల మన నియోజకవర్గ శాసనసభ్యులు కేపీ వివేకానంద కి,మన అందరికీ సహాయ సహకారాలు అందేలాగా 24 గంటలు సర్వీస్ గా కృషి చేస్తున్నారు ఇకముందు కూడా ఇలాగే ఉండాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అభిమానుల దీవెనలు వారికి ఎల్లపుడు ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని కుత్బుల్లాపూర్ కె.పి.వి యువ సేన బీసు వెంకటేశం గౌడ్ అన్నారు.ద

## ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ సమావేశాలకు హాజరైన టీడబ్ల్యూజెఎఫ్ నాయకులు




**జమ్మికుంట, సెప్టెంబర్ 29 (తెలంగాణ కిరణం విలేఖరి) :** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని, మధుర జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఇండియన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ 45వ ప్లీనరీ సమావేశాలకు, హుజురాబాద్ డివిజన్ అధ్యక్షులు సౌడమల్ల యోహన్ ఆధ్వర్యంలో, జర్నలిస్టులు హజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేరళ గవర్నర్ రాజ్ పాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యల పై, జర్నలిస్టుల సంక్షేమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సమావేశాలకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఆనందం, కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే తిరుపతిరెడ్డి, కే బాబురావు ల తోపాటు, హుజురాబాద్ డివిజన్ కమిటీ అధ్యక్షుడు సౌడమల్ల యోహాన్, దొడ్డ రాజేంద్రప్రసాద్, ఖాజా ఖాన్, రచ్చ రవి కృష్ణ, పెద్ది సంతోష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మాల కుల బాంధవుల బైక్ ర్యాలీ



**(గోదావరిఖని) సెప్టెంబర్ 29 తెలంగాణ కిరణం విలేకరి:** ఎన్టిపిసి లక్ష్మీనరసింహ గార్డెన్లో ఆదివారం జరిగిన మాల కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఎన్టిపిసి అన్నపూర్ణ కాలానికి చెందిన మాల కుల బాంధవులు బైకు ర్యాలీతో బయలుదేరి సభ వేదిక వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమల్, మేకల నారాయణ, పురుషోత్తం, మేకల లింగయ్య, కనకరాజ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్దే..

# తమ ప్రభుత్వ ధ్యేయం

**- రుద్రంగిలో పలు ఆలయాలను సందర్శించిన ప్రభుత్వ విప్ "ఆది"**



**రుద్రంగి, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం విలేఖరి):** దేవాలయాల అభివృద్దే తమ ప్రభుత్వ అధ్యయమని వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వాలు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు ఆదివారం రుద్రంగి మండలంలో పలు ఆలయాలను సందర్శించారు. రుద్రంగి మండల కేంద్రంలోని గ్రామదేవతలు శ్రీ ముత్యాల పోచమ్మ, ఈరన్నపేట పోచమ్మ, ఇందురు పోచమ్మ తల్లులను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు. ఆయన వెంట పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగాం ఉపేందర్ రెడ్డికి సన్మానం



యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం ప్రతినిధి):ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఐ ఎన్ టీ యూ సి తెలంగాణ పిసిసి కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డికి ఆదివారం ఘనంగా సత్కారం జరిగింది. ఐ ఎన్ టీ యూ సి యాదాద్రి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్గా ఆలేటి అనిల్ ని నియమించి నందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఐ ఎన్ టీ యూ సి రాష్ట్ర ఉపాధ్యక్షులు ,పీసీసీ కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డికి. యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్ తో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రాకముందే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక సందర్భంలో 03-05-1947న ఐ ఎన్ టీ యూ సి ఏర్పడిందని, ఐ ఎన్ టీ యూ సి నాయకత్వంలో దేశంలో అనేక కార్మిక చట్టాలు రూపు దాల్చాయని చెప్పారు. దేశంలో అనేక ప్రభుత్వ ప్రైవేటు పరిశ్రమలలో కంపెనీలలో ఐ ఎన్ టీ యూ సి నాయకత్వంలో కార్మికుల సమస్యలు చాలా పరిష్కారం అయ్యాయని తెలిపారు.ఐ ఎన్ టీ యూ సి జాతీయ అధ్యక్షులు జి.సంజీవరెడ్డి నాయకత్వంలో కార్మిక లోకంలో ఐ ఎన్ టీ యూ సి తిరుగులేని జెండాగా ఎదిగిందని తెలిపారు.కార్మికులంతా ఐ ఎన్ టీయూసీ లో సభ్యత్వం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిటీ ఆలేరు ప్రెసిడెంట్ పోరల సతీష్, నాయకులు మన్నె సంతోష్, మైల వెంకటేశ్ లు పాల్గొన్నారు.

# టంగుటూరులో.. పోస్టర్ "ఆవిష్కరణ"

**- నేడు హైదరాబాద్ లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలి**



**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐ ఎఫ్ టీ యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు రెండు ఐ ఎఫ్ టీ యు ల (సంయుక్తంగా) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న చలోహైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ వాల్ పోస్టర్లను శుక్ర వారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయం వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టంగుటూరు గ్రామ కార్యదర్శి మారుజోడు సిద్దేశ్వర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను,3నేరచట్టాల సవరణలను రద్దు చేయాలని,కనీస వేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్, స్కీం కార్మికులందరినీ పర్మినెంట్ చేసి కనీస వేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని,హమాలీ, మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డులను ఏర్పాటు చేయాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను మెరుగుపరచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు ఎలగందుల సిద్ధులు, నల్ల నర్సింగరావు, మారుజోడు చంద్రయ్య, కట్టా మోహన్ రెడ్డి, కల్లేపు నరసింహులు, నిమ్మల సారయ్య, భూపల్లి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కళాఉత్సవ్ "పోటీలు"

**- లింగాల కుమారస్వామి, ఎంఈఓ**



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం విలేకరి):** విద్యార్థులలో కళాత్మక ప్రతిభను అన్వేషించడానికి అర్థం చేసుకోవడానికి మరియు ప్రదర్శించడానికి, విద్యార్థులలో పాఠశాల, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయస్థాయిలో సాంస్కృతిక వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడానికి, విద్యార్థులలో అవగాహన వ్యాప్తి చేయడమే కాకుండా భారతదేశం యొక్క గొప్ప సంస్కృతిని సాంప్రదా యాలను అభ్యసనాల గూర్చి అవగాహన కల్పించడం కోసం కళా ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. ఈ పోటీలలో అన్ని రకాల ప్రభుత్వ ప్రైవేటు గురుకుల యాజమాన్యా నికి చెందిన పాఠశాలల వారు, కళాశాల స్థాయి ( ఇంటర్మీడియట్) వరకు పాల్గొనటానికి అర్హులు. మొత్తం 6 కాన్సెప్ట్ ఓకల్ మ్యూజిక్ ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్ డాన్స్ థియేటర్ విజువల్ ఆర్ట్స్ ట్రెడిషనల్ స్టోరీలో పోటీలు నిర్వహించబడును ఒక పాఠశాల నుండి ఒక కాన్సెప్ట్ లో ఒక టీం లేదా వ్యక్తిగతంగా మాత్రమే పాల్గొనాలి. అలా ఆరు కాన్సెప్ట్ నుండి పాల్గొనవచ్చు, ఈ పోటీలలో మండల స్థాయిలో అక్టోబర్ 1 తారీఖున (మంగళ వారం) జడ్.పి.హెచ్.ఎస్ మొగుళ్లపల్లి లో ఉదయం 10 గంటలకు నిర్వహింపబడునుమండల స్థాయిలో ఎంపికైన వారికి జిల్లా స్థాయిలో నిర్వహించబడి మొదటి మరియు రెండవ మరియు మూడవ స్థాయిలో వచ్చిన విద్యార్థులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయబడతాయి. రాష్ట్రస్థాయిలో మొదటి మరియు రెండవ మరియు మూడవ స్థాయి పొందిన విద్యార్థులను జాతీయస్థాయికి పంపుతారు. జాతీయస్థాయిలో మొదటి బహుమతి పొందిన విద్యార్థులకు 25వేల రూపాయల ప్రైజ్ మనీ రెండవ స్థాయి పొందిన వారికి 20 వేల బహుమతిని, మూడవ స్థాయి పొందిన వారికి 15 వేల బహుమతిని అంద చేయనున్నట్లు మొగుళ్ళపల్లి ఎంఈఓ లింగాల కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ం

## ఘనంగా పూర్వ విద్యార్థుల

# "ఆత్మీయ సమ్మేళనం"

**- 22 సంవత్సరాల తర్వాత తిరిగి కలుసుకున్న విద్యార్థులు**




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 29 (తెలంగాణ కిరణం ప్రతినిధి):** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001-2002 విద్యాసంవత్సరంలో, పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం సెప్టెంబర్ 29, ఆదివారం రోజున కూకట్ పల్లి లోని రాజావారి రుచులు హెరీటల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. కూకట్ పల్లి హై స్కూల్ లో చదువుకున్న రోజుల్లోని గత జ్ఞాపకాల్ని గుర్తు చేసుకున్నారు , పాఠశాల స్థాయి విద్యనభ్యసించే రోజులే రోజులని ఆ విలువైన రోజులు మళ్ళీ రావని విద్యార్థులు తమ మన సులోని మాటలను వ్యక్తపరిచారు. వారు చేసిన అల్లర్లు ఆడిన ఆటలు పాడిన పాటలు ఉపాధ్యాయులు తమకు పాటలను వివరించిన విధానాన్ని ఎన్నటికీ మర్చిపోలేము అని కొనియాడారు విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరికి మొమెంటులు అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ 22 సంవత్సరాల పూర్వ విద్యార్థులు అయిన మిమ్మల్ని ఇప్పుడు ఇలా చూస్తూ ఉంటే మాకు కూడా పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయని అన్నారు ఇలా మీరందరూ మా ముందు ఇలా కూర్చొని ఉంటే ఇంకా మేము మీకు పాఠాలు బోధిస్తున్నాము అన్న భావన కలుగుతుంది అన్నారు మిమ్మల్ని ఈ స్థాయిలో చూస్తుంటే గర్వంగా ఉందని అన్నారు ప్రతి ఒక్కరూ మంచి స్థాయిలో ఉన్నందుకు సంతోషపడుతున్నా మన్నారు. విద్యార్థి విద్యార్థినులు పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చిన్నపిల్లలు గా మాదిరిగా మారి ఆటపాటలతో సంతోషంగా గడిపారు అనంతరం ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించారు. మేము ఈ స్థాయిలో ఉన్నామంటే మీరు మాకు బోధించిన విద్యాబాసం నేర్పిన పద్ధతులు కారణమని విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి ,కృష్ణా రెడ్డి ,విజయమ్మ,స్వర్ణ లీల, పద్మావతి తదితరుల తోపాటు విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు. ?

# ఎన్టిపిసిలో హిందీ భాష అమలుకు ప్రాధాన్యత

**- ఈ డి కేదారి రంజన్ పాండు**



**(గోదావరిఖని) సెప్టెంబర్ 29 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం ఎన్టిపిసి ప్రాజెక్టు లో హిందీ భాష అమలుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని విభాగాలలో రోజువారి కార్యకలాపాలను హిందీ భాషలోనే నిర్వహిస్తున్నామని ఈ డి కేదారి రంజన్ పాండు అన్నారు, రాజభాష హిందీ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం శనివారం రాత్రి స్థానిక పి టి ఎస్ కాలనీ కాకతీయ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎన్టీపీసీ ఈ డి కేదారి రంజన్ పాండు మాట్లాడుతూ దేవ నాగరి హిందీ భాష చాలా గొప్పదని హిందీ మాట్లాడడం చదవడం తో అన్ని రాష్ట్రాల కలయిక కలిసి జాతీయ సమైక్యత పెంపొందుతుందని అన్నారు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్ టి పి సి లో హిందీ భాష అమలుకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ అన్ని విభాగాలలోని కార్యక్రమాలను హిందీ భాషలోనే అన్నారు, రామగుండం ఎన్టీపీసీ కి హిందీ భాష అమల్లో అనేక అవార్డులు లభించాయని అన్నారు.

హిందీ భాష పక్షోత్సవాల సందర్భంగా 15 రోజులపాటు హిందీ భాష అధికారి ఆదేశ్ కుమార్ పాండే ఆధ్వర్యంలో ఎన్టిపిసి ఉద్యోగులకు గృహిణులకు విద్యార్థులకు సిఐఎస్ఎఫ్ సిబ్బందికి ఇండియన్ కాఫీ హౌస్ సిబ్బందికి స్థానిక పాత్రికేయులకు హిందీ భాషలో వివిధ అంశాలపై పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు, పాత్రికేయులకు నిర్వహించిన పోటీలో ప్రథమ బహుమతి పెద్దపల్లి సత్యనారాయణ (ఆంధ్రజ్యోతి) ద్వితీయ బహుమతి జక్కం సత్యనారాయణ( మన తెలంగాణ) తృతీయ బహుమతి నీలం శ్రీనివాస్ మెట్రో లకు అందజేశారు, హిందీ భాష పక్షోత్సవాల ముగింపు కార్యక్రమంలో పలు పాఠశాలల చిన్నారులు హిందీ భాష తో జాతీయ సమైక్యత పట్ల రూపొందించిన నాటక ప్రదర్శనలు, సాంస్కృతిక ప్రదర్శనలు స్థానికులను అలరించాయి.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో, సంవత్సరానికి 108 లక్ష్మీ గణపతి హోమాలు నిర్వహణ





జమ్మికుంట, సెప్టెంబర్ 29 (తెలంగాణ కిరణం విలేఖరి) : శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం జమ్మికుంటలో, గత 18 సంవత్సరాలుగా, సంవత్సరానికి 108 లక్ష్మీ గణపతి హోమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా, శనివారం రోజున హోమం మరియు స్వామివారికి విశేషాలంకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సంవత్సరానికి 108 లక్ష్మీ గణపతి హోమాలు నిర్వహించడం, జమ్మికుంట అయ్యప్ప స్వామి దేవాలయం యొక్క ప్రత్యేకత అని, బ్రహ్మశ్రీ గొడవర్తి శ్రీనివాస్ శర్మ తెలియజేశారు. ప్రతి బుధ, శనివారాల్లో జరిగే లక్ష్మీ గణపతి హోమంలో పాల్గొనాలనుకునే భక్తులు, దంపతులు ఎలాంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదని, సాంప్రదాయ వస్త్రాలతో వచ్చి, ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చునని, ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్ల జయేందర్ గురుస్వామి తెలియజేశారు. హోమం మరియు స్వామివారి విశేష అలంకరణ కార్యక్రమంలో, సిరిమల్ల జయేందర్ గురు స్వామి, ఎదులాపురం అశోక్, రాంపల్లి జయప్రకాష్, సోమశేఖర్, బిస్సాడి రాజు, సతీష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## మాల కుల ఉద్యోగులంతా

# ఐక్యంతో ముందుకు సాగాలి

**- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**





(గోదావరిఖని) సెప్టెంబర్ 29 తెలంగాణ కిరణం విలేకరి: ప్రతి జిల్లాలోని మాల ఉద్యోగులను ఐక్యం చేస్తూ మాల కుల ఉద్యోగులంతా ముందుకు సాగాలనీ చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. రామగుండం ఎన్టీపీసీ లక్ష్మీ నరసింహ గార్డెన్ లో ఆదివారం మాల కుల బాంధవుల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనంలో పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, సమతా సైనిక్ దళ్ స్టేట్ జనరల్ సెక్రెటరీ దిగంబర్ కాంబ్లే ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలపై భయంకరమైన దాడి జరుగుతుందనీ, మందకృష్ణ , ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సైతం మాలలపై వ్యతిరేకంగా మాట్లాడుతున్నారన్నారు. ఎన్నికల సమయంలో మాపై తప్పుడు ప్రచారం చేశారనీ, మాల జాతి ఎల్లపుడు కాంగ్రెస్ పార్టీకే అండగా ఉంటుందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాలు ప్రజలకు న్యాయం జరగాలని కోరుకున్నామని, తాము ఎస్సీ వర్గీకరణకు, సుప్రీం కోర్టు తీర్పును వ్యతిరేకం కాదని, కానీ తాజాగా కులగణన జరిగిన తర్వాతే దామాషా పద్ధతిలో వర్గీకరణ రిజర్వేషన్లు జరుగాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని తెలిపారు. మాలలను అందరినీ ఐక్యం చేస్తూ నవంబర్ లో హైదారాబాద్ భారీ బహిరంగ సభను నిర్వహించాలని నిర్ణయించినట్లు వారు వెల్లడించారు. మాదిగలకు మాలలు ఎప్పుడు వ్యతిరేకం కాదనీ, తప్పుడు భావజాలంను ప్రజల్లోకి తీసుకెల్లి ఇబంధులకు గురి చేయవద్దన్నారు. అన్ని రాజకీయ పార్టీలను కలువుకొని ఎస్ సి వర్గీకరణపై పోరాడుతామని తెలిపారు. ఈ సమ్మేళనంలో సభాధ్యక్షులు బద్ధం డానియల్, మాల సంఘం సీనియర్ నాయకులు గుమ్మడి కుమారస్వామి, పి రామ్మూర్తి, దీపక్, కనకరాజు, ముక్క సుదర్శన్, కత్తెరమల్ల రమేష్ కె.ఆనంద్, జేవి. రాజు,దొంత శ్రీనివాస్,దేవ వెంకటేశం, దామేర నర్సయ్య, కె.రమేష్, భాస్కర్,జగన్మోహన్, కూన రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌కు హనుమాన్

# బొలెరో అసోసియేషన్ ఘన సన్మానం



**పెబ్బేరు, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం):** ఇటీవల నూతనంగా ఎన్నిక కాబడిన పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని పాండేశ్వర్ రెడ్డి లను జై హనుమాన్ బొలెరో అసోసియేషన్ తరపున ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే మరియు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ సమయంలో ఆల్కహాల్ సేవించరాదని, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని అసోసియేషన్ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు గౌని యుగేందర్ రెడ్డి, సత్తూరి నాగరాజు గౌడ్,లోకేష్ నాయక్, మక్బుల్,రాజు, శ్రీను, జమదగ్ని, ఎండి వలి తదితరులు పాల్గొన్నారు.

# నేడు హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగే ప్రదర్శన, ధర్నాను విజవంతం చేయాలి

**- కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరుసాగించాలి**

**- ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్**

**యాదాద్రి భువనగిరి, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** కేంద్రంలో నరేంద్ర మోడీ, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలైన 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లు,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి,శాశ్వత ఉద్యోగాల స్థానంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులను నియమిస్తూ కార్మికులను శ్రమ దోపిడీకి గురి చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ బలమైన కార్మిక పోరును సాగించాలని,అందులో భాగంగానే సెప్టెంబర్ 30 న హైదరాబాద్ వీ ఎస్టీ నుండి మహా ర్యాలీ,ఇందిరాపార్క్ వద్ద జరిగే కార్మిక మహా ధర్నా ను విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టి యు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్ కార్మికులను కోరారు.శనివారం నాడు ఆలేరు మండలం మందనపల్లి లో ధర్నాకు సంబందించిన గోడ ప్రతులను,కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ,ప్రజల పట్ల,కార్మికులు, రైతాంగం పట్ల,దేశ అభివృద్ధి పట్ల కనీస బాధ్యత లేని మోడీ దేశ సంపదను కొల్లగొట్టుక పోవడానికి ప్రజల స్వేచ్ఛ,ప్రజాస్వామ్యాన్ని హరించివేయడానికి, ప్రజా ఉద్యమాలను అణిచివేయడం కోసమే 3 నూతన నేర చట్టాలను తెచ్చి అమలు చేస్తున్నాడని, మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకించకుండా మౌనంగా ఉంటుందని అన్నారు.దేశానికి స్వాతంత్ర్యం వచ్చినదని చెపుతున్న ఈ దేశంలో,బరువులు ఎత్తుతూ,మోస్తూ దిగుమతి ఎగుమతుల ద్వారా ప్రజలకు అన్ని విధాల సరుకులను అందుబాటులో



ఉంచుతున్న హమాలీ లకు, ఆ హమాలీ లు ద్వారా ఎగుమతి, దిగుమతి అవుతున్న వస్తువులను ప్రజల వద్దకు చేరవేస్తున్న ఆటో, మోటారు వర్కర్స్ కు నేటికీ సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయకపోవడం పాలకులకు సిగ్గనిపించడం లేదని విమర్శించారు.అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించేలా,వారికి పీ ఎఫ్, ఈ ఎస్ ఐ తదితర చట్టబద్ధ హక్కులను కల్పించాలని,భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ఇచ్చే సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్స్ రెన్స్ కంపినీలకు కట్టబెట్టడం మానుకోవాలని,ఇలా కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 30 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ రాష్ట్రంలో రెండు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కమిటీ ల(సంయుక్తంగా )ఆధ్వర్యంలో ప్రదర్శన,భారీ ధర్నాను నిర్వహిస్తున్నామని అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు తమ్మడి రమేష్,దార యాదగిరి, కుర్రి మార్కండేయ, కర్రె స్వామి, రమేష్, సుంచు రాములు, కడకంచి స్వామి, బొందుగుల యాదగిరి,జువ్వగాని వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## 48వ డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి

**- కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి**



**(గోదావరిఖని) సెప్టెంబర్ 29 తెలంగాణ కిరణం విలేఖరి:** 48వ డివిజన్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని 48వ డివిజన్ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు పల్లపు నీలావతి గత కొద్ది రోజులు గా కార్యక్రమాలు నిర్వహిస్తూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, మరియు ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మనాలి టాగూర్ వెంటనే స్పందించి డివిజన్లో లైటింగ్, పారిశుద్ధ పనుల సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా నీలావతి డివిజన్లోని మహిళలతో కలిసి ఎమ్మెల్యే రాజు ఠాకూర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలియజేశారు. ?

ఈ నేపథ్యంలో ఆదివారం డివిజన్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నీలావతి తో కలిసి డివిజన్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజు సహకారంతో డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు రానున్న రోజుల్లో మనాలి ఠాకూర్ నేతృత్వంలో డివిజన్లోని మహిళ సాధికారత మహిళలకు ఉపాధి పెంపొందించేందుకు ఉచిత కుట్టు మిషిన్లను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా నీలావతి ఎమ్మెల్యే రాజు టాగూర్ మనాలి ఠాకూర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## మాలలు ఐక్యతతో ఉండి హక్కును సాధించుకోవాలి

**- మాల కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి**



**(గోదావరిఖని) సెప్టెంబర్ 29 తెలంగాణ కిరణం విలేకరి:** ఎస్సీ వర్గీకరణ ను కుల గణన జరిగిన అనంతరమే దామాషా పద్ధతిలో అమలు చేయాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు, తెలంగాణ ఎంప్లాయిస్ మాల ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తో పాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తూ వర్గీకరణ చేపట్టాలని కోరారు ,మాదిలకు వ్యతిరేకులుగా మాలలు ఉంటున్నట్లు తప్పుడు భావజాలంతో ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన ఫలితాలు అందరికీ దక్కేలా కృషి చేయాలని కోరారు ఇప్పటికైనా మాదిగలకు వ్యతిరేకంగా ఉంటున్నట్లు ట్రోల్ చేయడం మానుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రతి జిల్లాలో మాల కులస్తులు ఉద్యోగులు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలని కోరారు రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మాలల ఆధ్వర్యంలో భారీ సభను ఏర్పాటు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ జాతీయ కార్యదర్శి దిగంబర్ కాంప్లె గుమ్మడి కుమారస్వామి జిల్లా అధ్యక్షుడు బద్ధం డానియల్ కే ఆనంద్ జేవిరాజు దేవ వెంకటేశం దామర నరసయ్య ముక్క సుదర్శన్ ముత్యాలు దేవ వెంకటేశం, భీమ్ సేన రామ్మూర్తి కత్తెర మల్ల రమేష్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ షురూ

**- శాతవాహన యూనివర్సిటీ మాజీ క్రికెట్ కోచ్ లవన్ కుమార్ స్మారకార్థం**

**- ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ సహకారంతో**





**హుజురాబాద్, సెప్టెంబర్ 29 (తెలంగాణ కిరణం విలేఖరి) :** శాతవాహన యూనివర్సిటీ మాజీ క్రికెట్ కోచ్ దివంగత లవన్ కుమార్ స్మారకార్థం, ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్ ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ సహకారంతో, హుజూరాబాద్ పట్టణంలోని, ప్రభుత్వ హైస్కూల్ గ్రౌండ్ లో, టోర్నమెంట్ ను ఏర్పాటు చేశారు. ఆదివారం రోజున ఈ టోర్నమెంట్ ను సబ్బని వెంకట్ ప్రారంభించి మాట్లాడారు. లవన్ కుమార్ క్రికెట్ కోచ్ గా పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు కోచింగ్ ఇచ్చారని గుర్తు చేశారు. చిన్న వయసులోనే లవన్ అందరికీ దూరం కావడం బాధాకరమని పేర్కొన్నారు. చదువులతో పాటు క్రీడలు ముఖ్యమేనని వెల్లడించారు. యువత క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. సరైన ప్రోత్సాహకం లేక క్రీడల్లో యువకులు రాణించలేకపోతున్నారని చెప్పారు. యువతను క్రీడల్లో ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో తన తండ్రి సబ్బని సంపత్ స్మారకార్థం అతిపెద్ద క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్టు ప్రకటించారు. హుజురాబాద్, హుస్నాబాద్, మానకొండూరు, పరకాల నియోజకవర్గాల్లో, ఈ టోర్నమెంట్ ఉంటుందని పేర్కొన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలనే తన పిలుపు మేరకు వందల మంది యువకులు సామాజిక సేవలో పాల్గొంటున్నారని వెంకట్ వెల్లడించారు. రాష్ట్రంలోని 60 నియోజకవర్గాల్లో దాదాపు 120 కి పైగా సోషల్ మీడియా గ్రూపులలో నిరంతరం అవసరమైన వారికి రక్తం అందజేయడంలో తన టీం సభ్యులు కీలకపాత్ర పోషిస్తున్నట్లు పేర్కొన్నారు. యువతీ యువకులు రక్తదానం ఆవశ్యకత తెలుసుకోవాలని, రక్తదానం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ పదిమందిని రక్తదానం చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ.20 వేలు, ద్వితీయ బహుమతిగా 10 వేలు అందించనున్నారు. క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం అనంతరం సామాజికవేత్త వెంకట్ హై స్కూల్ గ్రౌండ్ లో గ్రంథాలయ పరిసరాలను, గ్రంథాలయాన్ని పరిశీలించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం సన్నద్ధమయ్యే యువకులతో మాట్లాడారు. వారికి అవసరం అయ్యే స్టడీ మెటీరియల్ ఉచితంగా 20 సెట్లు అందజేయనున్నట్టు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే యువతీ యువకులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు మరోచోట భవనానికి నెలకు అవసరమయ్యే రెంటును తాను అందిస్తానని పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబానికి సబ్బని చేయూత

**- ఆర్థిక సహాయం అందజేత**





**హుజురాబాద్, సెప్టెంబర్ 29 (తెలంగాణ కిరణం విలేఖరి) :** హుజురాబాద్ మండలం, ధర్మరాజుపల్లి గ్రామానికి చెందిన కోట లక్ష్మణ్, ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే, అంతిమ సంస్కారాలకు ప్రముఖ సామాజికవేత్త సబ్బని వెంకట్ ఆర్థిక సహాయం ప్రకటించారు. శనివారం రోజున ధర్మరాజుపల్లికి వెళ్లి కోట లక్ష్మణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి రూ.10 వేలు ఆర్థిక సహాయం చేశారు. లక్ష్మణ్ పిల్లల చదువుల నిమిత్తం వారు చదివే స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి ఫీజు రాయితీ చేపించారు. లక్ష్మణ్ మరణంతో, మగ దిక్కు లేకుండా పోయిన ఆ కుటుంబ భారం, వారి కూతురు పైన పడి, స్థానిక పెట్రోల్ పంప్ లో పని చేస్తున్నదని తెలిసి, ఆమె చేయదలచుకుంటే వేరే చోట ఉద్యోగ అవకాశం ఇప్పిస్తానని మాట ఇచ్చారు.

## పిఆర్టియూటిఎస్ మండల నూతన కమిటీ ఎంపిక





పెబ్బేరు, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం): పెబ్బేరు పట్టణంలో ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వనపర్తి జిల్లా పి ఆర్ టి యూ టిఎస్ ఎన్నికల ప్రతినిధి ఎస్ రామచంద్రుడు గారి ఆధ్వర్యంలో పి ఆర్ టి యూ టి ఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వనపర్తి జిల్లా పి ఆర్ టి యూ టిఎస్ అధ్యక్షులు వర ప్రసాద్ రావు, ముఖ్య అతిథిగా విచ్చేసి ఎన్నికలు సజావుగా జరిగేందుకు తన వంతు కృషి చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ టి యూ,టి ఎస్, పెబ్బేర్ మండల నూతన కమిటీకి అధ్యక్షులుగా దాసరి చిన్న రాములు గారిని, ప్రధాన కార్యదర్శిగా బొల్లరి దుర్గాప్రసాద్ యాదవ్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి నూతన అధ్యక్షులు దాసరి చిన్న రాములు, మాట్లాడుతూ పెబ్బేరు మండలంలోని ఉపాధ్యాయులకు సేవ చేయడం కోసం నా వంతు కృషి చేస్తానని, ఉపాధ్యాయుల శ్రేయస్సు కోసం, ఉపాధ్యాయ సమస్యలపై ఎటువంటి పోరాటాని కైనా సిద్ధమని, తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి,వరప్రసాద్ , వనపర్తి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు శివశంకర్ యాదవ్ , పెబ్బేరు మండల మాజీ అధ్యక్షులు డి దయానంద్ , ఉపాధ్యక్షులు కృష్ణయ్య గౌడ్ , శ్రీరంగాపురం మండల అధ్యక్షులు వి రాజు , ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ నాయుడు, చిన్నంబావి మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు ,మహేష్ , నాగరాజు , శ్రీనివాసులు ,రాఘువేంద్రసాగర్ , నరేష్ , తదితరులు పాల్గొన్నారు.

## నూతన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ డైరెక్టర్లను సన్మానించిన ఎం.రాజేంద్రప్రసాద్ యాదవ్

**- వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు**



**పెబ్బేరు, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం):** మార్కెట్ యార్డ్ కు నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ గౌని ప్రమోదిని పాండేశ్వరి రెడ్డి గారిని మరియు వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి గారిని డైరెక్టర్ కృష్ణయ్య గారిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం. రాజేంద్రప్రసాద్ యాదవ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,గౌని యుగేందర్ రెడ్డి,రాంపురం సహదేవుడు, కృపాకర్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, రాజు రెడ్డి,ఆశన్న నాయుడు, విజయ్ గౌడ్,శేరుపల్లి రవి, రాముడు,గోవింద్, రామచంద్రయ్య,భారత్ కుమార్,టి శివ, గంధం అంజి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఉమా శంకర్ ఎంపిక.



**పెబ్బేరు, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం) :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సీనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టును ఎంపిక చేశారు.ఉమ్మడి జిల్లా నుంచి 300 కీరకారులు పాల్గొనగా 16 మంది క్రీడాకారులను రాష్ట్రస్థాయి కి ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు నిర్వాహ కులు తెలిపారు. వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామానికి చెందిన ఉమా శంకర్ ఎంపికయ్యారు. ఈ విషయాన్ని ఆదివారం ఒక ప్రకటన లో హ్యాండ్ బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పి శంకర్ నాయక్ తెలియజేశారు .ఈనెల 9,10,11తేదీల్లో జరిగే అంతర్ జిల్లా సాయి పోటీల్లో పాల్గొనస్తున్నారు. ఉమ్మడి జిల్లా జనరల్ సెక్రెటరీ రవి నాయక్ తెలియజేశారు.

## అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నకి కృతజ్ఞతలు



(గోదావరిఖని) సెప్టెంబర్ 29 తెలంగాణ కిరణం విలేకరి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన వెంటనే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్న %ాణఖీ% నిధులతో ప్రతి డివిజన్ కి అభివృద్ధికై ఐదు లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. దీని లో భాగంగా 7వ డివిజన్ పవర్ హౌస్ కాలనీ లో రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తి చేసి ఈ రోజు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్న ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షుడు యం డీ నాజీముద్దీన్ అద్యక్షతన జరిగిన శంకుస్థాపన కార్యక్రమం కి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అద్యక్షుడు బొంతల రాజేష్ అన్న,7వ డివిజన్ కార్పొరేటర్ వేగోళపు రమాదేవి శ్రీనివాస్ ఎల్ కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పరపు శ్రీనివాస్ పాల్గొన్నారు. బొంతల రాజేష్ అన్న మాట్లాడుతూ రానున్న రోజుల్లో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్న సహకారం తో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి లో ముందుంటుంది మరియు గోదావరిఖనికి గుండెకాయ అయినా లక్ష్మీ నగర్ ని సుందరీకంగా మరియు రోడ్డు వెడల్పు అండర్ గ్రౌండ్ వైరింగ్ తో పాటు గోదావరిఖని ఒక స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. 1800 మెగావాట్ల పవర్ ప్లాంట్ తెచ్చిన ఘనత కేవలం రాజ్ ఠాకూర్ అన్న దక్కుతుంది. స్థానికులకే ఉద్యోగాలు కేటాయించాలని సింగరేణిలో వేరే రాష్ట్రం నుండి వచ్చి ఇక్కడ విధులు చేస్తున్న వారిని పంపించి స్థానిక యువతకే 80% ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని ఎమ్మెల్యే పట్టు పట్టి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంకణాలు మౌనిక రాజు, అరిఫ్,కొదటి వినోద్,అజయ్,అక్బర్,కళ్యాణ్,ఓదెలు కాలనీవాసులు ఆర్కెటి శంకర్, దశరథ, నరేష్,విమల, నంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## తమిళనాడులో టాటా మోటార్స్ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీ.. 5000 మందికి కొత్త ఉద్యోగాలు..!




తమిళనాడులోని పనపక్కం జిల్లా పరిధిలో టాటా మోటార్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నిర్మాణానికి సీఎం ఎంకే స్టాలిన్ శంకుస్థాపన చేశారు. రూ.9000 కోట్ల అంచనా వ్యయంతో టాటా మోటార్స్ తన న్యూ మాన్యుఫాక్చరింగ్ ఫెసిలిటీని నిర్మించనున్నది. దీనివల్ల యువతకు కొత్తగా 5,000 ఉద్యోగాలు వస్తాయి. రాష్ట్ర రాజధాని చెన్నైకి 115 కి.మీ దూరంలో ఈ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఉంటుంది. సీఎం ఎంకే స్టాలిన్ తోపాటు రాష్ట్ర మంత్రులు దురాయి మురుగన్, టీఆర్బీ రాజా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎన్ మురుగానందం, టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంకే స్టాలిన్ మాట్లాడుతూ తమిళనాడులో మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని టాటా మోటార్స్ ప్రణాళిక రూపొందించడం సంతోషంగా ఉందన్నారు. దేశంలోని పెద్ద కంపెనీలకు, మల్టీ నేషనల్ కంపెనీలకు తమిళనాడు తొలి పెట్టుబడి కేంద్రంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరన్ పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. తమిళనాడులోని నామక్కల్ జిల్లా వాసి ప్రపంచంలోనే పేరొందిన కంపెనీకి సారథ్యం వహించడం రాష్ట్రానికే గర్వ కారణం అని పేర్కొన్నారు. తమిళనాడులో మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వంతో మార్చిలో టాటా మోటార్స్ అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నది.

## జాతీయ రహదారిలోని సైన్‌బోర్డును పట్టుకుని పుల్‌అప్స్ తీసిన వ్యక్తి.. తర్వాత ఏం జరిగిందంటే?




లక్నో: సోషల్ మీడియా రీల్స్ కోసం ఒక వ్యక్తి ప్రమాదకరంగా స్టంట్ చేశాడు. జాతీయ రహదారిలోని సైన్‌బోర్డును పట్టుకుని పుల్‌అప్స్ తీశాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో పోలీసులు స్పందించారు. ఆ వ్యక్తిపై చర్యలకు సిద్ధమయ్యారు. ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అమేథీ సమీపంలోని జాతీయ రహదారి 931లో పది మీటర్ల ఎత్తులో ఉన్న సైన్‌బోర్డ్‌పైకి ఇద్దరు వ్యక్తులు ఎక్కారు. ఒక వ్యక్తి ఆ బోర్డును పట్టుకుని కిందకు వేలాడుతూ ప్రమాదకరంగా పుల్‌అప్స్ తీశాడు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఇది పోలీసుల దృష్టికి వెళ్లింది. అమేథీ పోలీసులు దీనిపై స్పందించారు. ఈ వీడియోపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. జాతీయ రహదారిలోని సైన్‌బోర్డును పట్టుకుని ప్రమాదకంగా వేలాడుతూ స్టంట్ చేసిన వ్యక్తులపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## తెలంగాణలో రెండురోజులు పిడుగుల వానలు..!



తెలంగాణలో రాబోయే రెండురోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం చెప్పింది. సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో దక్షిణ ఇంటీరియర్ కర్ణాటక నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు ఉన్న ద్రోణి.. ప్రస్తుతం కొమొరిన్ ప్రాంతం నుంచి ఇంటీరియర్ తమిళనాడు మీదుగా రాయలసీమ వరకు విస్తరించి ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఆదివారం ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వానలుపడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## కొమురవెల్లి మల్లన్న ఆలయంలో భక్తుల సందడి



చేర్యాల, : ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రం ఆదివారం భక్తులతో సందడిగా మారింది. స్వామి వారి ఉత్సవాలు ముగిసినప్పటికి పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కొమురవెల్లి క్షేత్రానికి 5వేల మంది భక్తులు వచ్చి మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో అలూరి బాలాజీ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. రేపు మల్లన్న హుండీ లెక్కింపు స్వామి వారి హుండీలను విప్పి సోమవారం లెక్కింపు జరుపనున్నట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీ తెలిపారు.

ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్వామి వారి ఆలయంలోని 22 నగదు హుండీలతో పాటు భక్తులు మొక్కుల రూపంలో చెల్లించుకున్న బియ్యం హుండీలను తెరిచి తూకం వేయనున్నట్లు తెలిపారు. దీంతో పాటు భక్తులు స్వామి వారికి సమర్పించిన మిశ్రమ వెండి, బంగారు కానుకలను తూకం వేసి బ్యాంకులో జమ చేయనున్నట్లు వివరించారు. స్వామి వారి హుండీ లెక్కింపులను మరింత పటిష్ట భద్రత మధ్య నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని, సీసీ కెమెరాలు పరిశీలించామని అన్ని సక్రమంగా పని చేస్తున్నట్లు పేర్కొన్నారు.

# కళా కారుని స్మృతిలో.. “ఒగ్గు కథ” ఆడబిడ్డ సంధ్యా కథ









**వేములవాడ, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం విలేకరి):** వేములవాడ రైతు బిడ్డ. సీనియర్ కళాకారుడు కీశే. వారాల. నారాయణ గారి జ్ఞాపకార్థం. ఆదివారం రోజున ఆడబిడ్డ సంధ్యా రాణి ఒగ్గు కథ గాజర్ల దేవయ్య, మల్లేశం గార్ల చే ఒగ్గు కథ గానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వేములవాడ శాసన సభ్యులు. ప్రభుత్వ విప్ గౌ. ఆది శ్రీనివాస్ గారు కొబ్బరి కాయ కొట్టి ఒగ్గు కథ ను ప్రారంభం చేశారు.కార్యక్రమం లో.కీ.శే.వారాల. నారాయణ గారి కుమారుడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ వారాల దేవయ్య. కళా సంస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి జిల్లా కళా సంస్థ అధ్యక్షులు సామానపెల్లి. శ్రీనివాస్. నృత్య కళానికేతన్ సేవా సంస్థ అధ్యక్షులు . మనువాడ. లక్ష్మి నారాయన కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ గుమ్మడి రాజేశం గౌడ్ మిద్దె. రాములు కళా పీఠం. అధ్యక్షులు. మిద్దె. పర్శరాములు. రాష్ట్ర కాంట్రా క్టర్ అశోసిషన్ కార్యదర్శి. దర్శనాల. శంకర్. ఒగ్గు కళ పితా మహుడు వనం రాజయ్య. సనుగుల. ప్రసాద్. గోస్కులా రవి. వార్డు అధ్యక్షులు. రామ్ గోపాల్ రావు మరియు వారాల కుంటుంబ సభ్యులు రవికృష్ణ, వెంకట కృష్ణ లు కళాకారులందరికీ ఘన సన్మానించి ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులందరికి, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

### సాయుధ పోరాట నిప్పు కణిక..

## వీరనారి “చాకలి ఐలమ్మ”

- తెలంగాణ ఉద్యమకారిణి వీరనారి చాకలి ఐలమ్మ
- మహిళల చైతన్యానికి ప్రతీక ఐలమ్మ
- ఇజ్రాయిల్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు




**జగిత్యాల, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం విలేకరి):** తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని రజక సంఘం వ్యవస్థాపకుడు బొంకూర్ రాజేష్ అన్నారు. తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఇజ్రాయిల్ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ రవి మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, చిట్యాల (చాకలి) ఐలమ్మ అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని, హక్కుల కోసం ఐలమ్మ చేసిన ఆత్మగౌరవ పోరాట స్ఫూర్తి, కృషి అభినందనీయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్ తెలంగాణ రజక సేవా సంఘం ఉప అధ్యక్షుడు కటకం రాకేష్, అసోసియేషన్ ఫౌండర్ మెరుగు మహేష్, శాఖ పురం అశోక్, నిజాంబాద్ సతీష్ గౌడ్, రమాకాంత్ , తుంగూర్ రాజేష్ , అంకాపూర్ మైపాల్, బడా భీంగల్ నరేష్ , వెల్గటూర్ శ్రీను , కోటిలింగాల పోచన్న , లచ్చన్న, రాజక్కపల్లి నరసింహ, జనగుళ్ల పోషన్న ,గంగన్న , సట్ట మల్లయ్య, మద్దునూరు నారాయణ ,కొడిశాల లచ్చన్న, వెనుగుమట్ల కొండన్న, దమ్మన్నపాట చంద్రయ్య, కల్లెడ లచ్చన్న బొంకూరు రాజేష్, సతీష్, నంచర్ల సంతోష్ మ్యడంపెల్లి నారాయణ, బూరుగుపల్లి సతీష్, సిద్దిపేట యాదగిరి, రాజన్న, గుర్రం శేఖర్, తెలంగాణ లోని నిజాంబాద్, కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్, జగిత్యాల జిల్లాల తెలుగు వాసులు పాల్గొని జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయమని జగిత్యాల జిల్లా మిత్రులు కొనియాడారు.

### కుటుంబ సమేతంగా.. “గో పూజలో” పాల్గొన్న

## జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**వేములవాడ, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం విలేకరి):** రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కుటుంబ సమేతంగా ఆదివారం రోజున దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి, జగిత్యాల రోడ్డులో ఉన్నటువంటి గోశాలలో గోపూజ కార్యక్రమం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కుటుంబ సమేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి, ఆలయ ఏఈఓ బ్రహ్మన్నగారి శ్రీనివాస్, ఆలయ అర్చక స్వాములు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైని కలిసిన నాయకులు



జోగులాంబ గద్వాల, సెప్టెంబర్ 29 (తెలంగాణ కిరణం): గద్వాల పట్టణ నూతన ఎస్సైకళ్యాణ్ రావుని పిడిఎస్యు నడిగడ్డ విద్యార్థి సంఘం నాయకుల బృందం మర్యాద పూర్వకంగా కలిశారు. గద్వాల పట్టణంలోని పట్టణ పోలీసు స్టేషన్ యందు ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కళ్యాణ్ రావ్ ని మర్యాద పూర్వకంగా పి డి ఎస్ యు నడిగడ్డ విద్యార్థి సంఘం సభ్యులు కలిసి స్వాగతోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి భద్రతల పరిరక్షణ తోపాటు ప్రజల మన్ననలు పొంది భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.అనంతరం ఎస్సై సానుకూలంగా స్పధిస్తూ విద్యార్థులు ఎలాంటి చెడు వేసనాలకు బానిసలుగా కాకుండగా ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా ఉండలని కోరారు. ఈ కార్యక్రమంలో.పి డి ఎస్ యు నడిగడ్డ విద్యార్థి సంఘం వ్యవస్థాపకులు గంజిపేట రాజు, పి ఎన్ వి ఎస్జిల్లా అధ్యక్షులు చంద్ పాస్,ఉపాధ్యక్షులు అకేపోగు రాజు, చక్రి, రాకేష్, ప్రధాన కార్యదర్శి తిరుమలేష్ (లడ్డు), సహాయ కార్యదర్శి సురేందర్ గౌడ్,కోశాధికారి ప్రవీణ్ తోపాటు కోళ్ళ మన్యం, తిరుమలేష్, నవీన్, శివ, దౌలత్, వెంకటేష్, ప్రభాకర్, హరికృష్ణ, తేజ, తదితరులు పాల్గొన్నారు.

### అన్నపూర్ణ స్వచ్ఛంధ సేవ సంస్థ ఆధ్వర్యంలో..

## 98వ రోజు “అన్నదాన కార్యక్రమం”



**వేములవాడ, సెప్టెంబర్ 29, (తెలంగాణ కిరణం విలేకరి ):** దక్షణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయ ఆవరణలో నిత్యం నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా 98వ రోజు సందర్భంగా క్రీ”శే” వడ్లకొండ సంతోష్ గారి నెల తిథి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి మిత్రులు భాసం రాజశేఖర్, గజ్జెల భూనేశ్, గార్లు అందించించిన సహాయంతో మరియు శాశ్వత దాతలు నాగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు(భాను ఏజెన్సీస్)వారి మరియు సంవత్సర దాతలు తోట లక్ష్మి, పబ్బ విశాల పూర్ణిమ పవన్ దంపతులు, కొండ కనుకయ్య కళావతి దంపతులు, మల్కపురం ప్రశాంత్ మమత దంపతులు, గంగపురం భరద్వాజ్ (సూరజ్ టైలర్), కూరగాయల శాన్వాయ్ మౌర్య, గార్ల సహకారాలతో ఆదివారం రాజు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ స్థలంలో 130మంది అన్నర్థులకు పేదలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ సభ్యులు కూరగాయల శ్రీశైలం అన్నారు, అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని ఇంకా అభివృద్ధి చేయుటకు గాను ఇతర సేవ కార్యక్రమాలకు గాను మీ వంతు సహాయ సహకారాలు అందించాలనుకునేవారు ట్రస్టు నెంబర్ 8919376459,ను సంప్రదించాల్సి%శీ%దిగా కోరారు, ఇట్టి సేవ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కూరగాయల శ్రీశైలం, ఎద్దండి రాజు, తోట రాజేష్, తోట శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## సత్యశోధక్ సమాజ్” స్ఫూర్తితో.. కుల మత రహిత సమాజంకై పోరాడుదాం

- నరేష్ జిల్లా నాయకులు “సి పి ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ”




**(గోదావరిఖని) సెప్టెంబర్ 29 తెలంగాణ కిరాణం విలేకరి:** మహాత్మ “జ్యోతిబాపూలే” స్థాపించిన “”సత్యశోధక్ సమాజ్” 152 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, “సి పి ఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ”కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 24 నుండి 30 వరకు జరుగు “కుల నిర్మూలన సదస్సు” లో బాగంగా ఈరోజు అంతర్గాం మండలం, పెద్దంపేట భగత్ సింగ్ భవన్లో పార్టీ జిల్లా నాయకులు మేరుగు చంద్రయ్య అధ్యక్షతన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా నాయకులు ఇ నరేష్ హాజరై మాట్లాడుతూ.. కుల పీడనకు, కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని, కుల మత భేదం లేని సమ సమాజం రావాలని, కులరక్కసిని కూలదోయాలని ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మేధావులు అనేకమంది మహాత్మ “జ్యోతి బాపులే” స్థాపించిన “సత్యశోధక్ సమాజ్” స్ఫూర్తితో కుల రహిత సమాజం కోసం అనేక పోరాటాలు నిర్వహించారని, నేడు బిజెపి మోడీ ప్రభుత్వం మనువాదాన్ని పెంచి పోషించి ప్రజల మధ్యలో చిచ్చు పెడుతుందని, రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కార్మికులను రైతులను కట్టు బానిసలుగా మార్చి వేస్తుందని అలాగే దేశంలోని యావత్సంపదను ఆదాని, అంబానీ లాంటి కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతుందని దుయ్యబట్టారు.

ఈ కుల మతాలకు మరియు కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కొల్లూరు మల్లేష్, “పివో డబ్ల్యూ” రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడిపుంజుల జ్యోతి, పొట్యాల మాజీ సర్పంచ్ వేల్పుల సాంబన్న, పెద్దంపేట తాజా మాజీ ఉపసర్పంచ్ కోడిపుంజుల భూమేష్, పార్టీ డివిజన్, మండల నాయకులు పైడిపల్లి రమేష్, బొంతు ఆనంద్, గొట్టే శంకర్, లింగంపల్లి శంకర్, ఎన్ రమేష్, కోడిపుంజుల సప్న, బి మదునక్క, పి అమృతమ్మ, కె రాజమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌లోని శక్తిపీఠం

# హింగ్లాజ్ దేవీ ఆలయం

పురాణ గాథలు, ఆచారాల పరంగా లయకారకుడైన పరమ శివుడి అర్ధాంగి పార్వతిదేవిని ఆరాధించే ఆలయాలు ఉన్న మహిమాన్విత ప్రదేశాలను శక్తి పీఠాలుగా పేర్కొంటారు. అసలు శక్తి పీఠాలు ఎన్ని? మనదేశంలో చాలామందికి తెలిసిన శక్తి పీఠాలు 18. అయితే, 'ప్రాణేశ్వరీ ప్రాణధాత్రీ పంచాశత్పీఠరూపిణీ' అని లలితా సహస్రనామావళి 51శక్తి పీఠాలు ఉన్నట్లు చెబుతోంది. పురాణ గ్రంథాలను పరిశీలిస్తే, 108 శక్తి పీఠాలు ఉన్నట్లు తెలియజేస్తున్నాయి. కాళీ పురాణంలో 18 శక్తి పీఠాల గురించి చెబితే, దేవీ భాగవతంలో 66 శక్తి పీఠాలు ఉన్నట్లు చెప్పారు. శక్తి పీఠాలను అర్థం చేసుకోవడానికి

శరీరాన్ని అంటిపెట్టుకుని జగద్రక్షణ కార్యాన్ని మానేస్తాడు. దీంతో దేవతలు వెళ్లి, విష్ణుమూర్తికి మొరపెట్టుకుంటారు. దేవతల ప్రార్థన మన్నించిన శ్రీమహావిష్ణువు తన సుదర్శన చక్రంతో సతీదేవి దేహాన్ని ఖండాలుగా చేసి, శివుడి కర్తవ్యాన్ని గుర్తు చేస్తాడు. సతీదేవి శరీర భాగాలు పడిన ప్రదేశాలనే శక్తి పీఠాలుగా భక్తులకు, ముఖ్యంగా తంత్ర సాధకులకు ఆరాధాన క్షేత్రాలు అయ్యాయి. వాటిలో శిరో భాగం(బ్రహ్మ రంధ్రం' హింగోళమనే ప్రదేశంలో పడింది. అదే ఇప్పుడు పాకిస్థాన్‌లో ఉన్న శక్తి వీ ం ం



పురాణ ప్రాతిపదిక కొంత మేరకు ఉపయోగపడితే, ఉపాసన పరమైన శాస్త్రం మరికొంత ఉంటుంది. యోగశాస్త్రంలోనూ, మంత్రశాస్త్రంలోనూ ఈ శక్తి పీఠాల ప్రస్తావనం ఉంది. చైతన్యానికి ఆవాసం మానవ దేహం. 51 శక్తులు మన శరీరంలో అంతర్లీనమై ఈ దేహాన్ని నడిపిస్తున్నాయని చెబుతారు. కళ్లు, చెవులు, పాదాలు, చేతులు ఇలా ప్రతిది ఒక శక్తికి ప్రతీక. అవన్నీ కలిసిన దేహమే శక్తి రూపం.

లంకాయాం శంకరీదేవీ, కామాక్షీ కాంచికాపురే
ప్రద్యుమ్నే శృంగళాదేవీ, చాముండీ క్రౌంచపట్టణే
అలంపురే జోగులాంబా, శ్రీశైలే భ్రమరాంబికా
కొల్హాపురే మహాలక్ష్మీ, మాహుర్యే ఏకవీరికా
ఉజ్జయిన్యాం మహాకాళీ, పీఠిక్యాం పురుహూతికా
ఓఢ్యాయాం గిరిజాదేవి, మాణిక్యా దక్షవాటికే
హరిక్షేత్రే కామరూపా, ప్రయాగే మాధవేశ్వరీ
జ్వాలాయాం వైష్ణవీదేవీ, గయా మాంగళ్యగౌరికా
వారాణస్యాం విశాలాక్షీ, కాష్మీరేషు సరస్వతీ
అష్టాదశ సుపీఠాని యోగినామపి దుర్లభమ్
సాయంకాలే పఠేన్నిత్యం, సర్వశత్రువినాశనమ్
సర్వరోగహరం దివ్యం సర్వ సంపత్కరం శుభమ్



ఇలా దేశంలోని అష్టాదశ శక్తి పీఠాల గురించి మనకు ఈ శ్లోకం తెలియజేస్తుంది. అయితే, 51 శక్తి పీఠాల గురించి ప్రస్తావన వచ్చినప్పుడు అందులో తప్పకుండా ఉండే శక్తి పీఠం హింగ్లాజ్ దేవి. ప్రస్తుత పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ రాష్ట్రంలో ఉందీ శక్తి పీఠం. పాకిస్థానీయులు ఈ ఆలయాన్ని నానీ మందిరంగా పిలుస్తారు.

**ఇది పురాణగాథ :** దక్ష ప్రజాపతి కుమార్తె సతీదేవి (దాక్షాయణి). కైలాస పర్వతంపై నిత్యం ధ్యానంలో ఉండే పరమశివుడిని చూసి మోహిస్తుంది. ఆ లయకారుడినే తన ప్రాణనాథుడిగా భావిస్తుంది. తండ్రి మాటను కాదని, దేవదేవుడిని వివాహమాడుతుంది. తన నిర్ణయానికి విరుద్ధంగా శివుడిని పరిణయమాడటం ఇష్టం లేని దక్షుడు కోపంతో బృహస్పతియాగాన్ని తలపెడతాడు. దేవతలందరినీ ఆహ్వానిస్తాడు కానీ, తన కుమార్తె సతీదేవి, అల్లుడు పరమేశ్వరుడిని మాత్రం పిలవడు. తండ్రి యాగానికి వెళ్తానని సతీదేవి బయలుదేరుతుంది. పిలుపు రాకుండా వెళ్లడం శ్రేయస్కరం కాదని, శివుడు వారించినా, 'పుట్టింటి వారు ప్రత్యేకంగా పిలవాలా ఏంటీ' అని ప్రమథగణాలను వెంటబెట్టుకుని యాగానికి వెళ్తుంది. అక్కడ అందరి ముందు శివుడిని దక్షుడు అవమానిస్తాడు. శివనింద సహించలేక సతీదేవి యోగాగ్నిలో భస్మమైపోతుంది. సతీదేవి మరణ వార్త విన్న శివుడు ఆగ్రహంతో ఊగిపోతాడు. ప్రమథ గణాలతో కలిసి శివ తాండవం చేస్తూ దక్షయగ్నాన్ని భగ్నం చేస్తాడు. కానీ, సతీ వియోగ దుఃఖంతో ఆమె మృత

హింగ్లాజ్ దేవి ఆలయం. ప్రతి శక్తి పీఠంలోను దాక్షాయణీ మాత భైరవుని (శివుని) తోడుగా దర్శనమిస్తుంది. మరొక స్థల పురాణం ప్రకారం త్రేతాయుగంలో విచిత్రుడు అనే సూర్యవంశానికి చెందిన క్షత్రియ రాజుకు హింగోళుడు, సుందరుడు అనే కుమారులు పుడతారు. వీరు ప్రజలను, రుషులను పీడించి హింసిస్తుంటారు. ఆ రాకుమారుల బారి నుంచి తమను రక్షించవలసిందిగా ప్రజలు శివుడిని ప్రార్థిస్తారు. శివుని ఆజ్ఞానుసారం గణపతి సుందరుడిని సంహరిస్తాడు. దాంతో రెచ్చిపోయిన హింగోళుడు మరింత విజృంభించి ప్రజలను కష్టాలకు గురిచేస్తాడు. బెంబేలెత్తిన ప్రజలు పరాశక్తిని ఆశ్రయిస్తారు. శక్తి అతడిని వెంటాడుతూ ఈ గుహలలో తన త్రిశూలంతో సంహరిస్తుంది. చనిపోయే ముందు హింగోళునికి ఇచ్చిన వరం ప్రకారం ఆ ప్రాంతంలో కొలువై అతడి పేరుతో హింగుళాదేవిగా ప్రసిద్ధి చెందింది.

మరో ఇతిహాసం ప్రకారం పరశురాముడు క్షత్రియ సంహారం చేస్తున్నప్పుడు 12 మంది క్షత్రియులకు బ్రాహ్మణ వేషం వేసి పరశు రాముడి బారి నుంచి కాపాడతారు. ఆ క్షత్రియుల సంతతి తరువాతి కాలంలో బ్రహ్మ క్షత్రియులుగా పిలువబడుతున్నారు. ఈ బ్రహ్మక్షత్రియుల కులదేవత హింగుళాదేవి. మరో కథనం ప్రకారం దధీచి మహర్షి రత్నసేనుడు అనే సింధుదేశ రాజును పరశురాముడి బారి నుంచి రక్షించడానికి ఆశ్రయమిస్తాడు. దధీచి ఆశ్రమంలో లేని సమయం చూసి పరశురాముడు రత్నసేనుడిని సంహరిస్తాడు. రత్నసేనుడి కుమారులను



బ్రాహ్మణ వటువులుగా భావించి వదిలివేస్తాడు. వారిలో జయసేనుడు సింధు రాజ్యానికి వెళ్లి పరిపాలన కొనసాగించాడు. పరశురాముడు అతడిని మట్టుపెట్టడానికి వచ్చినప్పుడు దధీచి మహర్షి ప్రసాదించిన హింగుళా దేవీ మంత్ర ప్రభావంతో కాపాడబడతాడు. ఈ దేవి జయసేనుడిని కాపాడటమే కాక పరశురాముని క్షత్రియవధను ని లి వి వే య ం వ ం ని ఆజ్ఞాపిస్తుంది. ఇక రామాయణం ప్రకారం, రావణ వధ తర్వాత రాముడు బ్రహ్మ హత్యదోష నివారణ కోసం హింగ్లాజ్ దేవిని సందర్శించాడని చెబుతారు.



**ఎక్కడ ఉంది :** భారత స్వాతంత్ర్యానంతరం ముస్లిం మెజార్టీ ఉన్న ప్రాంతంగా పాకిస్థాన్ ప్రత్యేక దేశంగా ఆవిర్భవించింది. అయితే, వేదకాలం నుంచి ఆ ప్రాంతమంతా భారత దేశంలో అంతర్భాగం. అక్కడ క ్ హ ా డ ా

**వసంత కాలంలో జాతర :** ఏటా ఏప్రిల్ మాసంలో నాలుగు రోజులపాటు ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆ సమయంలో సాధువులు, హఠయోగులు హింగ్లాజ్ దేవిని కొలుస్తారు. అనేక మంది భక్తులు ఉత్సవాల సందర్భంగా ఈ దేవతను కొలిచి మొక్కు బడులు చెల్లించుకుంటారు. స్థానిక ముస్లింలు ఈ ఉత్సవాలను నానీకీ హజ్ అని పిలుస్తారు. హింగ్లాజ్ దేవి ఉత్సవాలు జరిగే సమయంలో భక్తులు పాదయాత్రగా వెళతారు. ఎందుకంటే ఎడారి ప్రాంతాన్ని తలపించే ఆ రహదారి గుండా వెళ్తే అక్కడ వీచే వేడి గాలులు శరీరాన్ని తాకి చేసిన పాపాలను పోగొడతాయని వారి నమ్మకం. అలా పవిత్రమైన దేహంతో అమ్మవారిని దర్శించుకుంటే మంచి జరుగుతుందని భావిస్తారు. ఒకప్పుడు కేవలం కాలినడకన మాత్రమే అక్కడకు వెళ్లాల్సి వచ్చేది. ఆ తర్వాత ఒంటెలు, గాడిదలపై ప్రయాణించి ఆలయానికి చేరుకునేవారు. 2004 తర్వాత ప్రభుత్వం ఆ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించడంతో వాహనాల్లో నేరుగా దేవి ఆలయానికి చేరుకోవచ్చు. అయితే, సంప్రదాయం పాటించే వారు ఇప్పటికీ హింగ్లాజ్ దేవి ఆలయానికి నడిచి వెళ్తారు. అలా ఆలయ సమీపానికి చేరుకున్న భక్తులు అక్కడ ప్రవహించే హింగ్లోజ్ నదిలో స్నానమాచరించి దేవిని దర్శించుకుంటారు. హింగ్లాజ్ దేవిని దర్శించుకున్న తర్వాత భక్తులు అక్కడి సమీపంలో ఉన్న చంద్రగప్, కందేవారీ అనే బురదతో కూడిన అగ్నిపర్వతంపైకి వెళ్తారు. ఆ బురదలో పూలు చల్లి, తమ వెంట తెచ్చుకున్న కొబ్బరి కాయలను అందులో ముంచుతారు. బురద అంటిన ఆ కొబ్బరి కాయలను ఇంటిలో పెట్టుకుంటే శుభాలు జరుగుతాయని మరికొందరి నమ్మకం. కొందరు ఆ బురదను శరీరానికి పూసుకుంటారు. మరి



హిందూమతం దేదీప్యమానంగా వెలిగింది. ఎన్నో హిందూ ఆలయాలు అక్కడ ఉన్నాయి. అయితే, ఇప్పుడు ఆ దేశం మొత్తం జనాభాలో హిందూ జనాభా 1.5శాతం మాత్రమే. దేశ విభజన తర్వాత చాలా తక్కువ మంది మాత్రమే అక్కడ ఉండిపోయారు. అయినా, ఇప్పటికీ పలు హిందూ ఆలయాలు పాకిస్థాన్‌లో ఉన్నాయి. వాటిలో హింగ్లాజ్ దేవి ఆలయం ఒకటి. హింగ్లాజ్ దేవిని ముస్లింలు బీబీ నానీగా పిలుస్తారు. పలువురు ముస్లింలు హింగ్లాజ్ దేవిని పూజిస్తారు కూడా. పాకిస్థాన్‌లోని బలూచిస్తాన్ తూర్పు ప్రాంతానికి పశ్చిమ ప్రాంతానికి మధ్యలో హింగ్లాజ్ దేవి ఆలయం ఉంది. కరాచీ నుంచి 250కి.మీ. ప్రయాణించాల్సి ఉంటుంది. రోడ్డు మార్గం ద్వారానే ఆలయానికి చేరుకోవాలి.

కొందరు ఆ బురదతో చిన్న ఇళ్లు కడతారు. అలా చేస్తే వారి సొంత ఇంటి కల నిజమవుతుందని విశ్వాసం. హింగ్లాజ్ దేవి ఆలయం చుట్టూ గణేశ్‌దేవ, కాళీ మాత, గురుఘోరక్ నాథ్ ధూని, బ్రహ్మకుధ్, తిర్‌కుంద్, గురు నానక్‌రావ్, రామ్‌జరోఖా బేతక్, అనిల్‌కుద్, చౌరాసీ పర్వతం, చంద్రగూప్, అఘోరి పూజ తదితర ఆలయాలు, ప్రార్థనా ప్రదేశాలు ఉన్నాయి. **కర్తార్‌పూర్ కారిడార్‌లా..** సిక్కులకు కర్తార్‌పూర్ కారిడార్‌లా భారతదేశంలోని హిందువులు హింగ్లాజ్‌దేవిని దర్శించుకోవడానికి కారిడార్‌ను ఏర్పాటు చేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. భాజపా మాజీ ఎంపీ తరుణ్ విజయ్ ఇదే విషయంపై ప్రధాని నరేంద్రమోదీకి విజ్ఞప్తి చేశారు. హింగ్లాజ్ దేవి ఆలయానికి కారిడార్‌ను ఏర్పాటు చేస్తే, ఇరుదేశాలు పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. హింగ్లాజ్ దేవిని తమ కులదైవంగా భావించే వాళ్లు భారత్‌లో అనేకమంది ఉన్నారని, అలాంటి వాళ్లు ఆ దేవిని దర్శించుకునే భాగ్యం కలుగుతుందని ఆయన విన్నవించారు. **గోపీచంద్ 'సాహసం' :**






ఒకప్పుడు హింగ్లాజ్‌దేవి ఆలయం గురించి తెలుగువారికి పెద్దగా తెలియదు. గోపీచంద్ కథానాయకుడిగా చంద్రశేఖర్ యేలేటి దర్శకత్వంలో వచ్చిన 'సాహసం' చిత్రం ఈ ఆలయ ఇతివృత్తంగా సాగుతుంది

. ఓం హింగుళే పరమ హింగుళే అమృతరూపిణీ తనుశక్తి
మనః శివే శ్రీ హింగుళాయ నమః స్వాహా

### రెండు రోజుల్లో రూ. 243 కోట్లు..

## బాక్సాఫీస్ వద్ద 'దేవర' ర్యాంపేజ్




ఎన్టీఆర్ కథానాయకుడిగా, కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం దేవర. ఆరేండ్ల తర్వాత ఎన్టీఆర్ సోలోగా రావడంతో అటు ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్‌లో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. అయితే ఈ సినిమా మొదటిరోజే నుంచే బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తుంది. వరల్డ్ వైడ్‌గా ఫస్ట్ రోజే రూ. 172 కోట్ల కలెక్షన్లు రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు కూడా అదే జోరును చూపించింది. రెండో రోజు ఏకంగా రూ.71 కోట్ల వసూళ్లను రాబట్టింది. దీంతో రెండు రోజుల్లో రూ.243 కోట్లు వసూళ్లను సాధించింది. ఈరోజు అదివారం హాలీడే కావడం దసరా సెలవులు వస్తుండటంతో ఈ సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ సినిమాలో జాన్వీకపూర్ కథానాయికగా నటించగా. సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటించాడు. నందమూరి కల్యాణ్‌రామ్ సమర్పించగా.. మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె సంయుక్తంగా నిర్మించారు.

# జాన్వీ కపూర్ కాస్త జాగ్రత్తపడాలి..!

- దేవర చిత్రంలో తంగం పాత్రలో కనిపించిన జాన్వీ
- అందాల ప్రదర్శనకే ఆ పాత్ర పరిమితం
- నిరాశలో జాన్వీ అభిమానులు



ఎన్టీఆర్–కొరటాల శివ కలయికలో రూపొందిన చిత్రం 'దేవర'. జనతా గ్యారేజ్ తరువాత ఈ ఇద్దరి కాంబినేషన్‌లో వచ్చిన చిత్రం కావడంతో ఈ చిత్రంపై మంచి బజ్ ఏర్పడింది. ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం మంచి ఓపెనింగ్స్‌ను సాధించింది. ఉభయ తెలుగు రాష్ట్రల్లోనే కాకుండా విదేశాల్లో కూడా రికార్డుల కలెక్షన్లను సాధిస్తోంది. మొదటి రోజు వసూళ్లతో పాటు రెండో రోజు కలెక్షన్లు కూడా నిలకడగానే వున్నాయని తెలిపారు మేకర్స్. ఈ చిత్రంలో ఎన్టీఆర్‌కు జోడిగా నటించారు ప్రముఖ నటి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్. ఇది తెలుగులో ఆమెకు తొలిచిత్రం. గతంలో జాన్వీని తెలుగులో నటింపజేయాలని పలువురు దర్శక, నిర్మాతలు ప్రయత్నించినా కుదరలేదు. ఎట్టకేలకు దేవరతో ప్రేక్షకుల ముందుకొచ్చారు ఈ అందాలభామ. ఈ చిత్రంలో తంగం పాత్రలో గ్లామర్‌గా కనిపించారు జాన్వీ. అయితే ఈ చిత్రంలో జాన్వీ పాత్రకు పెద్దగా ప్రాముఖ్యత లేదని, ఆ క్యారెక్టరైజేషన్ కూడా సరిగ్గా లేదని విమర్శలు వస్తున్నాయి. కేవలం పాటలో జాన్వీ అందాల ప్రదర్శనకే పరిమితమైందని అంటున్నారు. తొలిసినిమాలో కచ్చితంగా ఆమె తన నటనతో ఆకట్టుకుంటుదని, కెరీర్‌లో తొలి చిత్రం ప్రత్యేకంగా వుంటుందని ఆశించిన ఆమె అభిమానులను దేవర డిజప్పాయింట్ చేసిందని అంటున్నాయి సినీ వర్గాలు. ఇకనైనా అంగీకరించబోయే సినిమాల్లో జాన్వీ తన పాత్రల విషయంలో కేర్ తీసుకోవాలసిన అవసరం వుందని కోరుకుంటున్నారు ఆమె అభిమానులు. ఇక త్వరలోనే జాన్వీకపూర్, రామ్‌చరణ్–బుచ్చిబాబు కలయికలో రూపొందనున్న చిత్రం షూటింగ్‌లో జాయిన్ కాబోతుంది.

## అలియా భట్ 'జిగ్రా'

# తెలుగు ట్రైలర్ రిలీజ్





రాకీ ఔర్ రాణి కి ప్రేమ్ కహానీ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత బాలీవుడ్ నటి అలియా భట్ నటిస్తున్న తాజా చిత్రం 'జిగ్రా' . ఈ సినిమాను ధర్మ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, అలియా భట్, షాహీన్ భట్ సోమెన్ మిశ్రా సంయుక్తంగా నిర్మిస్తుండగా.. మౌనిక ఓ మై డార్లింగ్ సినిమా ఫేం వసన్ బాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 11న విడుదల కానుంది. విడుదల తేదీ దగ్గర పడటంతో ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాను తెలుగులో కూడా విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా మూవీ నుంచి 'జిగ్రా' తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు. బ్రదర్, సిస్టర్ సెంటిమెంట్‌తో ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. రాఖీ కట్టి తన అక్కకు ఏ కష్టం వచ్చిన చూసుకుంటాను అంటారు సోదరులు. కానీ ఇక్కడ తన తమ్ముడికి కష్టం వస్తే.. అతనికి ఎలాంటి హానీ జరగకుండా కాపాడుకుంటానని అలియా భట్ ఒక అక్కగా ప్రమాణం చేస్తుంది. అయితే అసలు తన తమ్ముడికి వచ్చిన కష్టం ఏంటి. అక్కగా అలియా ఏం చేసింది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. 'ఆర్చీస్' చిత్రంలో కీలక పాత్ర పోషించినవేదాంగ్ రైనా అలియా భట్ తమ్ముడిగా నటిస్తుండగా.. టాలీవుడ్ నటుడు రాహుల్ రవీంద్రన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు.

# విశ్వక్‌సేన్ వరుస సినిమాలు ఒప్పుకోవడానికి ఇదే రీజన్!



తెలుగు సినీ పరిశ్రమలో ఎటువంటి నేపథ్యం లేకుండా దూసుకొచ్చిన యువ క్రేజీ కథానాయకుల్లో విశ్వక్‌సేన్ ఒకరు. ఫలక్‌నామా దాస్, ఈ నగరానికి ఏమైంది, హిట్ చిత్రాలతో కుర్రకారులో మంచి ఇమేజ్‌ను పెంచుకున్నాడు ఈ అగ్రెసివ్ హీరో. తన ప్రతి చిత్రం ప్రమోషన్స్ టైమ్‌లో ఏదో ఒక మ్యాజిక్ చేసి సినిమాకు మంచి బజ్‌ను తెచ్చిపెట్టుకోవడం ఈ హీరోలో వున్న మరో ప్రత్యేకత. ఇటీవల సరైన కమర్షియల్ హిట్ లేక సతమతమవుతున్నాడు విశ్వక్. అయినా కూడా విశ్వక్‌సేన్ మార్కెట్‌కు వచ్చిన ఢోకా ఏమీ లేదు. ఆల్‌మోస్ట్ తన పారితోషికాన్ని డబుల్ చేసి మరి నిర్మాతల దగ్గర వసూలు చేస్తున్నాడు. అంతేకాదు ఇప్పుడున్న పాపులారిటీని, క్రేజ్‌ను క్యాష్ చేసుకునే పనిలో వున్నాడు విశ్వక్, ప్రస్తుతం ఈ యువ హీరో మెకానిక్ రాకీ అనే చిత్రంతో పాటు లైలా అనే సినిమాను చేస్తున్నాడు.ఈ చిత్రాలతో పాటు మరో మూడు సినిమాలు వరుసగా అంగీకరించాడు. అంతేకాదు ఈ సినిమాలన్నీ వచ్చే సంవత్సర పూర్తయ్యే లోపు పూర్తిచేసి విడుదల చేయాలని నిర్ణయించుకున్నాడు. అయితే ఇదంతా విశ్వక్ తన బ్యాంక్ బ్యాలెన్స్ పెంచుకునే ప్రణాళిక అని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. సక్సెస్, పాపులారిటీ వున్నప్పుడు నాలుగు రాళ్లు వెనకేసుకోవాలనేది విశ్వక్ ప్లాన్. ఎందుకంటే వన్స్ చరిష్మా, సక్సెస్ లేకపోతే సినీ పరిశ్రమలో పట్టించుకునే నాథుడే వుండడు. సో ఏది ఏమైనా విశ్వక్‌ది తెలివైన నిర్ణయమే అంటున్నారు సినీ వర్గాలు.

## మాయ చేస్తున్న అప్సరా రాణి.. ఏం మాయని సాంగ్‌కు సూపర్ రెస్పాన్స్



అప్సరా రాణి, విజయ్‌శంకర్, వరుణ్‌సందేశ్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం 'రాచరికం'. అప్సరా రాణి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. సురేష్ లంకపల్లి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే రిలీజ్ చేసిన అప్సరా రాణి స్పెషల్ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇటీవలే ఈ చిత్రం నుంచి ఏం మాయని మాయని మాయని మంత్రం చేశావే.. అంటూ సాగుతున్న ఈ పాటలో అప్సరా రాణి రొమాంటిక్ లుక్‌తో మాయ చేస్తూ కుర్రకారును ఫిదా చేస్తుంది.

వెంగీ రాస్తూ.. సంగీతం అందించిన ఈ పాటను హరిచరణ్ పాడాడు. ఈశ్వర్ నిర్మిస్తున్న ఈ సినిమాలో అప్సరా రాణి సంప్రదాయ కుటుంబా నికి చెందిన అమ్మాయిగా కనిపించనుందని ఇన్‌సైడ్ టాక్.థ్రిల్లింగ్ అంశాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో హైపర్ ఆది, రంగస్థలం మహేష్, విజయ రామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY NALAM SHASHIDHAR, PRINTING AT SHARADHA PRINTERS #3-6-194, SHASTRI ROAD, KARIMNAGAR-505001.
PUBLISHED FROM #9-9-95/1, RAMNAGAR, KARIMNAGAR DISRICT, TELANGANA STATE, PIN-505001, Email id: tgktelugudaily@gmail.com, Editor : NALAM SHASHIDHAR, RNI NO: TELTEL/2014/54796, CELL: 91-9951242422.